RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి : 13 సంచిక : 252 బుధవారం, జనవరి 28 2026 , పేజీలు - 8 వెల : 3/-





# మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

## - ఫిబ్రవరి 11న పోలింగ్, 13న కౌంటింగ్

**హైదరాబాద్ :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్రంలోని ఏడు నగరపాలక సంస్థలు, 116 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగనున్నాయి. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశమై ఎన్నికల నిర్వహణపై చర్చించారు. అనంతరం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. షెడ్యూల్ విడుదలతో తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నెల 28 వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 30వ తేదీతో నామినేషన్ల స్వీకరణకు గడవు ముగియనుంది. ఈ నెల 31న స్క్రూటినీ నిర్వహించి పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా వెల్లడించనున్నారు. ఫిబ్రవరి 1న తిరస్కరణకు గురైన నామినేషన్‌లపై అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 3వ తేదీ నామినేషన్‌ల ఉపసం హరణకు తుదిగడువు. అదేరోజు అభ్యర్థులు తుది జాబితా ప్రకటించనున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 52 లక్షల 43 వేల మందికిపైగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 13న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలను వెల్లడించనున్నారు.






- ఫిబ్రవరి 13న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు

- మున్సిపల్ ఎన్నికలకు మోగిన నగారా
- 116 మున్సిపల్ స్థానాలు, 7 కార్పొరేషన్లకు నోటిఫికేషన్
- ఓట్లు వినియోగించుకోనున్న 52 లక్షల మందికిపైగా ఓటర్లు
- రాష్ట్రంలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు

- రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహణ
- రేపటి నుంచి ఈనెల 30 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఈనెల 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన

నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు

# అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలేస్తున్నారు

- బీఆర్ఎస్ నాయకులకు ఒంటి నిండా విషమే
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- వర్ధన్నపేటలో రూ.294 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**వర్ధన్నపేట(వరంగల్):** రాష్ట్రంలో బీఆఎర్ఎస్ నేతలు అచ్చోసిన ఆంబోతుల్లా రంకెలు వేస్తున్నారని, అధికారం పోయిన నాటి నుంచి ఒంటినిండా విషం నింపుకుని కాంగ్రెస్? పట్ల విషం చిమ్ముతున్నారని రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. సోమవారం వర్ధన్నపేట పట్టణంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, మినీ స్టేడియం, ఓపెన్? జిమ్ సెంటర్, సబ్ జైలు, మునిసిఫ్ కోర్టు, డ్రైనేజీ, సీసీ రోడ్లు సుమారు రూ. 294కోట్ల అభివృద్ధి పనులకు శం కుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలో ఏ ర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజ ల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. ఆనాటి ప్ర భుత్వంలో రూపొందిన మంచి పథకాలను కొనసాగిస్తూ ముం దుకు సాగుతున్నామని తెలిపా రు. రాబోయే ఏప్రిల్ నెలలో మళ్లీ కొత్త ఇళ్లు మంజూరి చేయడంతో పాటు అవి కాక మరో మూడుసార్లు ఇళ్లు మంజూరీ చే స్తామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, మునిసిపల్ కమిషనర్ సుధీర్ బాబు, తహసీల్దార్ విజయ్ సాగర్, ఎంపీడీవో వెంకటరమణ, మాజీ టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, డీసీసీ అధ్యక్షుడు అయూబ్ తదితరులు పాల్గొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరిక మేరకు వర్ధన్నపేట నియోజకవర్గానికి రూ. కోటి 30ల క్షల నిధులు ఇచ్చానని ఎంపీ కడియం కావ్య స్పష్టం చేశారు. నియోజకవర్గ కేంద్ర అభివృద్ధికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేటలో మూడు సార్లు ఎమ్మెల్యేగా, ఎంపీగా, మంత్రిగా పని చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్?రావు ఏ ఒక్కరిని ఎదగనీయకుండా దృతరాష్టుని పాలన చేశాడని విమర్శించారు. పాలకుర్తిలో ప్రజలు తరిమికొడితే మళ్లీ వర్ధన్నపేట మునిసిపాలిటీపై అవాకులు, చవాకులు పేలుతున్నాడని దుయ్యబట్టారు.



# భారత్ ఈయూ ఒప్పందం కుదిరింది

## - ప్రపంచమంతా దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ అంటున్నారు

**న్యూ ఢిల్లీ :** భారత్-యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య కుదిరింది. ఇండియన్ ఎనర్జీ వీక్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ విషయాన్ని ప్రకటించారు. ప్రపంచ 25 శాతం, ప్రపంచ వాణిజ్యంలో మూడో వంతు వాటా కలిగిన ఈ ఒప్పందాన్ని"మదర్ ఆఫ్ ఆల్ డీల్స్"గా ప్రధాని అభివర్ణించారు. సోమవారం ఈ కీలక ఒప్పందంపై సంతకాలు జరిగాయని మోదీ వెల్లడించారు. ఈ ఒప్పందం వల్ల 140 కోట్ల మంది భారతీయులకు, కోట్లాది మంది యూరోపియన్లకు అపారమైన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. భారత్- ఈయూ ట్రేడ్ డీల్ ప్రపంచంలోని రెండు ప్రధాన ఆర్థిక వ్యవస్థల మధ్య భాగస్వామ్యానికి ఒక అద్భుతమైన ఉదాహరణ అని చెప్పారు. బ్రిటన్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ ఇప్పటికే ఉన్న ఒప్పందాలకు ఇది అదనపు బలాన్ని ఇస్తుందని చెప్పారు. ప్రపంచ సప్లై చెయిన్ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ద్వారా అంతర్జాతీయ వ్యాపారవేత్తలకు, పెట్టుబడిదారులకు భారత్ పట్ల నమ్మకం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ ఒప్పందం కేవలం తయారీ రంగాన్నే కాకుండా, సేవా రంగాన్ని కూడా భారీగా విస్తరిస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, తోలు, పాదరక్షలు వంటి రంగాలతో సంబంధం ఉన్న వారిని ఈ సందర్భంగా ప్రధాని అభినందించారు. ఈ ఒప్పందం ఈ రంగాల్లోని వారికి ఉపయోగపడుతుందని వివరించారు. "సోమవారమే అతి కీలకమైన భారత్- ఈయూ ఒప్పందం ఫైనల్ అయ్యింది. దీనిని ప్రపంచవ్యాప్తంగా మదర్? ఆఫ్ ఆల్ డీల్స్‌గా అభివర్ణిస్తున్నారు. ఈ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం 140 కోట్ల భారతీయులకు, కోట్లాది యురోపియన్



యూనియన్ దేశాలకు అనేక అవకాశాలను కల్పిస్తుంది. ఈ వాణిజ్య ఒప్పందం వల్ల భారత్?లో తయారీకి మంచి జరుగుతుంది. దానితో పాటు తయారీతో సంబంధం ఉన్న రంగాలు కూడా బాగా విస్తరిస్తాయి. ఈ స్వేచ్ఛా వాణి?జ్య ఒప్పందం అంతర్జాతీయ వ్యాపారవేత్తలకు, పెట్టుబడిదారులకు భారత్ పట్ల నమ్మకాన్ని మరింత పెంచుతుంది. భారత్ ఈ రోజు అన్ని రంగాలలో ప్రపంచ భాగస్వామ్యంపై దృష్టి సారిస్తోంది. ఎనర్జీ రంగం విషయానికి వస్తే ఆ రంగంతో ముడిపడి ఉన్న వివిధ చోట్ల పెట్టుబడులకు చాలా అవకాశాలు ఉన్నాయి. ఈ డీల్? ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడమేగాకుండా ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుంది.

## బంగ్లాదేశ్ జర్నలిస్ట్‌లకు అక్రిడిటేషన్స్ తిరస్కరణ

**న్యూ ఢిల్లీ :** పంతానికి పోయి టీ20 వరల్డ్‌కప్ అవకా శాన్ని చేజార్చుకున్న బంగ్లాదేశ్‌కు ఐసీసీ మరో షాకిచ్చింది. ప్రపంచకప్ మ్యాచ్‌ల కవరేజీ కోసం దరఖాస్తు చేసుకున్న ఆ దేశానికి చెందిన క్రీడా జర్నలిస్టులకు అను మతి నిరాకరించింది. దాదాపు వందకుపైగా అప్లికేషన్లను అంతర్జాతీ య క్రికెట్ మండలి తిరస్కరించిఒది దాంతో. తమ బోర్డు చేసిన తప్పిదానికి మమల్ని శిక్షించవద్దని వారు వేడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మీడియా అక్రిడిటేషన్స్ జారీని మరోసారి పరిశీలిసామని ఐసీసీ వెల్లడించింది. భారత్‌లో వరల్డ్‌కప్ కోసం తమ జట్టును పంపబోమని బెట్టుచేసిన బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు వరుసగా షాక్?లు తగులుతున్నాయి. భద్రతా కారణాలను సాకుగా చూపి మేము ఆడమంటే ఆడమని పంతం పట్టినందుకు బంగ్లాదేశ్‌ను తప్పించిన స్కాంట్లాండ్‌కు అవకాశమిచ్చింది ఐసీసీ. ఇప్పుడు వరల్డ్‌కప్ కవరేజీ కోసం దరఖాస్తు చేసుకున్న క్రీడా జర్నలిస్ట్‌లకు అనుమితివ్వలేదు ఐసీసీ. ఈ విషయంపై బంగ్లా బోర్డు మీడియా అధ్యక్షుడు హంజద్ హొసేన్ తిరస్కరణకు కారణాలు తెలపాలని ఐసీసీని కోరాడు.

# కేసీఆర్ దగ్గరున్న మొదటి దెయ్యం సంతోష్‌రావే

**హైదరాబాద్, జనవరి 27:** బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. సంతోష్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ దగ్గర ఉన్న మొదటి దెయ్యం సంతోష్ రావు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి ప్రధాన గూఢాచారి సంతోష్ రావేనని ఆరోపించారు. ఫాంహౌస్‌లో కేసీఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా సగం ఇడ్లీ తిన్నారా అనే సమాచారాన్ని రేవంత్‌కు సంతోష్ చేరవేస్తాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు కవిత. బీఆర్ఎస్‌లో ఎందరో నేతలతో కన్నీళ్లు పెట్టించిన దుర్మార్గుడు సంతోష్ అని మండిపడ్డారు. ప్రగతి భవన్ గేటు బయట గద్దర్‌ను నిలబెట్టింది, ఈటల బీఆర్ఎస్ సస్పెండ్?కు కారణం సంతోష్ రావే అని కవిత ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్‌ను ఉద్యమకారులకు, పేద ప్రజలకు దూరం చేశారని మండిపడ్డారుఅలాంటి వ్యక్తికి అనుకూలంగా కేటీఆర్ హరీశ్ రావులు ట్వీట్లు పెట్టడాన్ని బీఆర్ఎస్ క్యాడర్ గమనించుకోవాలని కవిత సూచించారు. బీఆర్ఎస్‌లో అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని ఆరోపించారు. గుంపు మేస్త్రీ రేవంత్ తన గూఢాచారిని ఫోన్ ట్యాపింగ్ కేసులో కాపాడుకుంటాడని.. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కవిత డిమాండ్ చేశారు.



# మేమంతా ఉమ్మడి కుటుంబం

## - ప్రభుత్వంపై కుట్రలను ప్రజలే తిప్పికొడతారు




**హైదరాబాద్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయమని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మం పర్యటనలో ఉన్న ఆయన, ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడమే కాకుండా భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో, మంత్రులు తనతో భేటీ అవ్వడంపై జరుగుతున్న ప్రచారాన్ని భట్టి తోసిపుచ్చారు. తామంతా ఒకే కుటుంబంలా, సమష్టిగా పనిచేస్తున్నామని.. సీఎం అందుబాటులో లేనప్పుడు పాలనాపరమైన అంశాలపై చర్చించుకోవడానికి మంత్రులు తనను కలవడం చాలా సహజమని ఆయన క్లారిటీ ఇచ్చారు. అనవసరపు వార్తలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. గత రెండు ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కొన్ని కీలక పథకాలు:మహాలక్ష్మి పథకం: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం. ఉచిత విద్యుత్: 200 యూనిట్ల లోపు వాడే కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు. సన్న బియ్యం: కోటి 3 లక్షల కుటుంబాలకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ. విద్య ఉ నైపుణ్యం: యువత కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటు. ఆర్థిక చేయూత: స్వయం సహాయక సంఘాలకు రూ. 6 వేల కోట్ల వడ్డీలేని రుణాలు. సింగరేణి టెండర్ల వ్యవహారంలో ప్రతిపక్షాలు చేస్తున్న అవినీతి ఆరోపణలను భట్టి విక్రమార్క ఖండించారు. అవన్నీ కేవలం కట్టుకథలేనని, సింగరేణిలో ఎలాంటి అవకతవకలు జరగలేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయాన్ని నమోదు చేసిందని, అదే ఊపుతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా క్లీన్ స్వీప్ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ లక్ష్యమని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు

## - సిట్ విచారణకు మాజీ ఎంపీ.. స్టేట్‌మెంట్ రికార్డ్



**హైదరాబాద్, జనవరి 27:** తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ రావు సిట్ విచారణకు హాజరయ్యారు. మంగళవారం మధ్యాహ్నం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లోని ఏసీపీ కార్యాలయానికి చేరుకున్న సంతోష్ రావు.. సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి ఆయన్ను సుదీర్ఘంగా ప్రశ్నించి, వాంగ్మూలం నమోదు చేయనున్నారు సిట్ అధికారులు. సంతోష్ రావుకు ఇప్పటికే 160 సీఆర్పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్‌లకు ఇచ్చిన విధంగానే సంతోష్ రావుకూ నోటీసులు పంపింది సిట్ బృందం. ఎస్ఐబీ చీఫ్‌గా ప్రభాకర్ రావు పదవీ విరమణ పొందిన తర్వాత ఇంటెలిజెన్స్ చీఫ్?గా కొనసాగించడం ఎవరి నిర్ణయం అనే దానిపై సంతోష్ రావును సిట్ విచారించనున్నట్లు సమాచా రం. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు సిట్ గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్ కోసమే రిటైర్డ్ అయిన తరువాత కూడా ఎస్ఐబీ చీఫ్, ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రభాకర్ రావును ప్రభుత్వం కొనసాగించినట్లు సిట్ అనుమానిస్తోంది. ఈ బాధ్యతలు అప్పగించడంలో నిర్ణయం, ఆదేశాలు ఎవరిచ్చారనే దానిపై సంతోష్ రావును సిట్ ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఫోన్ ట్యాపింగ్?లో ఆయన కొన్ని నంబర్లను ఎస్?ఐబీకి ఇచ్చి ట్యాప్ చేయించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏ నంబర్ ట్యాప్ చేయాలో సంతోష్ రావు నుంచి ఆదేశాలు అందినట్లు సిట్ ఆధారాలు సేకరించింది.

# మేడారం జాతర

## - రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



**హైదరాబాద్:** మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ త్యాగానికి, ధిక్కారానికి ఆదివాసీ దేవతలు సమ్మక్క సారలమ్మలు ప్రతీకలని కేసీఆర్ అన్నారు. కొంగు బంగారమై, కోరిన కోరికలు తీర్చే తమ ఇలవేల్పులకు మొక్కులు తీర్చుకునేందుకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులతో మేడారం జాతర కుంభమేళాను తలపిస్తూ ఆధ్యాత్మిక కేంద్రమై కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సమాజాల సబ్బండ కులాల సంస్కృతి సాంప్రదాయాలకు పదేళ్ల బీఆర్ఎస్ పాలన పెద్దపీట వేసిందని కేసీఆర్ పేర్కొన్నారు. గోదావరిలోయ పరివాహక ప్రగతితో సమాంతరంగా సాగిన ఆధ్యాత్మిక అభివృద్ధిని ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. అన్ని రంగాల్లో ప్రగతి తిరిగి పుంజుకొని, తెలంగాణ ప్రజలు సుభిక్షంగా జీవించేలా దీవించాలని సమ్మక్క సారలమ్మ దేవతలను కేసీఆర్ ప్రార్థించారు.

# చట్ట ఉల్లంఘన తగదు ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన డాక్టర్ అర్షియా సేథి





**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** చట్టాలను మనం గౌరవిస్తే, అవి మనకు చట్టపరమైన రక్షణలను కల్పిస్తాయని, చట్ట ఉల్లంఘన తగదని ఫుల్ బ్రైట్ ఫెలో (రెండుసార్లు), విద్యావేత్త, కేఆర్ఐ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, అన్ మ్యూట్ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ అర్షియా సేథి స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళలు విభాగం ఆధ్వర్యంలో 'మౌనాన్ని వీడడం: నేటి భారతదేశంలో కళలు, చట్టం' అనే అంశంపై ఆమె మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు.డాక్టర్ సేథీ మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్) గురించి సమగ్రమైన అవలోకనాన్ని అందించారు. ముఖ్యంగా సాహిత్య, సంగీత రచనలలో కాపీరైట్, భౌగోళిక సూచనలు (జీఐ), సంబంధిత మినహాయింపులపై దృష్టి సారించి, అనేక చారిత్రాత్మక న్యాయ కేసుల ద్వారా తన వాదనలను వినిపించారు. ఐపీఆర్ అనేవి పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్య, కళా రంగాలలో మేధో కార్యకలాపాల నుంచి ఉత్పన్నమయ్యే సృజనలను రక్షించే చట్టపరమైన హక్కులని ఆమె వివరించారు. ఉద్యోగ కల్పన, ఆదాయ సృష్టి, ఆర్థిక వృద్ధిలో వాటి కీలక పాత్రను ఆమె విశదీకరించారు.డాక్టర్ సేథీ కాపీరైట్, ట్రేడ్ మార్కులు, సాహిత్య దొంగతనం, పైరసీ వంటి మేధో సంపత్తి హక్కుల ముఖ్య రూపాలను వివరించారు. అలాగే, ప్రింట్, కొత్త మీడియా, కళలు, ప్రసార మాధ్యమాలు, చలనచిత్రాలు, నాటక కళలు, సంగీతం వంటి రంగాలను స్పృజిస్తూ, 1957 కాపీరైట్ చట్టం, దాని 2012 సవరణల గురించి చెప్పారు. కాపీరైట్ ను 'హక్కుల సమూహం'గా ఆమె అభిర్ణించారు. ప్రచురించిన, ప్రచురించని అసలైన రచనలకు ఇది వర్తిస్తుందని, ఇందులో సానుకూల, ప్రతికూల హక్కులుంటాయని చెప్పారు. కష్టం, సృజనాత్మకత సూత్రాలతో పాటు వాస్తవికత యొక్క పరీక్షలను ఆమె వివరించారు.కళా సంప్రదాయాలలో గురువుల హక్కులను, రచనలు గౌరవం పొందుతున్నప్పటికీ, ఏ వ్యక్తి కూడా ఒక కళారూపంపై గుత్తాధిపత్యాన్ని హక్కును కోరలేరని డాక్టర్ సేథీ స్పష్టీకరించారు. కాపీరైట్ కు మినహాయింపులను వివరిస్తూ, కళాకారుల నైతిక హక్కులు, క్రియేటివ్ కామన్స్, సక్రమ వినియోగం, కాపీరైట్ గడువు తీరిపోవడం వంటి అంశాలను డాక్టర్ సేథీ చర్చించారు.తొలుత, కార్యక్రమ సమన్వయకర్త వైష్ణవి అతిథిని స్వాగతించి, సభికులకు పరిచయం చేశారు. లలిత, ప్రదర్శన కళల విభాగానికి చెందిన డాక్టర్ లలిత సింధూరి, డాక్టర్ ఆదిశేషయ్య అతిథిని జ్ఞాపికతో సత్కరించారు.

# గీతంలో బిగ్ డేటా అనలిటిక్స్ పై కార్యశాల



**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:** గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఎంటెక్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల 'బిగ్ డేటా అనలిటిక్స్: ఆచరణాత్మక శిక్షణ' మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యశాలను ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ నిర్వహిస్తుండగా, నాగపూర్ ప్రభుత్వ కళాశాలలోని సీఎస్ఈ విభాగం ఆచార్యుడు డాక్టర్ కమలాకాంత్ లక్షణ్ బవాంకులే ప్రధాన వక్తగా పాల్గొంటున్నారు.హడూప్ ఉపయోగించి డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ పై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించడం దీని లక్ష్యమన్నారు. ఈ శిక్షణలో భాగంగా, ప్రాథమిక భావనలు, సిస్టమ్ రూపకల్పన, ఆచణాత్మక వ్యాయామాలపై దృష్టి సారిస్తున్నారు. ఇందులో పాల్గొనేవారు బిగ్ డేటా ప్రాసెసింగ్, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్ డిజైన్ పై సమగ్ర అవగాహన పొందుతారని తెలియజేశారు.

# కలెక్టర్,ఎస్పీ, ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రశంస పత్రం అందుకున్న : తూప్రాన్ సీఐ రంగాకృష్ణ



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్** : తూప్రాన్ సర్కిల్ పరిధిలో నేర పురోగతిని వెనువెంటనే చేధించి నిందితులకు శిక్ష పడేవిదంగా కృషి చేసినందుకుగాను తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ కు గుడ్ పర్ఫామెన్స్ ప్రశంస పత్రం లభించిశీది, గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మెదక్ లో జరిగిన కార్యక్రమంలో మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, చేతుల మీదగా గుడ్ పర్ఫామెన్స్ ప్రశంస పత్రం అందుకున్నారు, అదేవిధంగా పోలీస్స్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సైతం ఉత్తమ సేవల గాను ప్రశంస పత్రం అందుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలి**

**నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )** మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.మంగళవారం తూప్రాన్ పట్టణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ కొరకు మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో, తాహసిల్దార్ ,మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నూతన బ్యాంక్ అకౌంట్ ను ఓపెన్ చేయాలన్నారు.నూతన బ్యాంక్ అకౌంట్ ద్వారా ఎన్నికల ఖర్చులు చేయాలనీ,జిల్లా లో మున్సిపల్ ఎన్నికల ఓటర్ లిస్ట్ పూర్తి అయిందని,తూప్రాన్ లో 16 వార్డు లకు గాను ,32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని ,జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కోసం డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్,కౌంటింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామన్నారు.జిల్లా వ్యాప్తంగా 150 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా కలెక్టర్ కార్యాలయం నుంచి పర్యవేక్షణ చేపడుతున్నట్లు వివరించారు. ఈ మున్సిపల్ ఎన్నికల యొక్క నియమ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

మున్సిపాలిటీ ఎన్నికలలో కీలకమైన అన్ని అంశాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు కలిసి 15 0 పోలింగ్ కేంద్రాలు, 75 వార్డులు ఉన్నాయన్నారు.

రానున్న మున్సిపల్ ఎన్నికల కోసం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు.

నామినేషన్ పక్రియ నుంచి ఎన్నికలు పూర్తి అయ్యే వరకు అప్రమత్తంగా ఉండి ,ఎన్నికల సంఘం నియమాల ప్రకారం ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి, స్థానిక తహసిల్దార్ ,సిబ్బంది పాల్గొన్నారు

# తారా కళాశాలను సందర్శించిన కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డి ని కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బాల భాస్కర్ సందర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణా తెలిపినారు.ఉన్నత విద్యాశాఖ కళాశాల జాయిన్ డైరెక్టర్ తారా కళాశాల ను సందర్శించి నూతన బిల్డింగ్ అభివృద్ధి స్థాయిని, విద్యార్థుల యొక్క రిజల్ట్సును, కళాశాలలో ప్రవేశపెట్టిన నూతన సర్టిఫికెట్ కోర్సులు, వాటి ద్వారా విద్యార్థులు పొందుతున్న ప్రయోజనాలను చూసి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో ప్రతి రూము సందర్శించి అధ్యాపకులు విద్యార్థులకు చేస్తున్న బోధనపై సంతృప్తిని వ్యక్తం చేయడమే కాకుండా కళాశాల విద్యార్థులు రిపబ్లిక్ డే పరేడ్లో పాల్గొనడం, జాతీయ సమైక్యత శిబిరాలకు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా కళాశాలలో నిర్వహించిన తంజావూర్ పెయింటింగ్ సంబంధించి సర్టిఫికెట్ కోర్సును ప్రశంసిస్తూ విద్యార్థులు వేసిన వివిధ పెయింటింగ్ లను చూసి వారిని అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ అధ్యాపక బృందము పాలొన్నారు.కళాశాలఅభివృద్ధికసంబంధించి పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు.

# పకడ్బందీగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )** ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల కోసం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో మెదక్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా , పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిందని .నోటిఫికేషన్ విడుదల: 28-01-2026 నామినేషన్ల స్వీకరణ: 28.-01-2026 నామినేషన్ల దాఖలుకు చివరి తేది:30-01-2026 నామినేషన్ల పరిశీలన:31-01-2026 నామినేషన్లపై అభ్యంతరాలు:01-02-2026 అభ్యంతరాలపై పరిష్కారం:02-02-2026 నామినేషన్ల ఉపసంహరణ గడువు:03.02-2026 బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా విడుదల:03-02-2026 పోలింగ్:11-02-2026 రీపోలింగ్-12-02-2026 కౌంటింగ్:13-02-2026 (ఉదయం 8 గంటల నుండి ఉంటాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు మరియు 10000రూపాయల జరిమానా


## - మెదక్ జిల్లా ఎస్పీ. శ్రీనివాస రావు



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు )**హత్య కేసులో నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు 10000 రూపాయల జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు తెలిపారు. ఎస్పీ పూర్తి వివరాలు వెల్లడిస్తూ బీహార్ రాష్ట్రానికి చెందిన సునీల్ మాంజి జీవనోపాధి కోసం ముపిరెడ్డిపల్లి గ్రామానికి వచ్చి, గ్రామ శివారులో ఉన్న ఎంవీ అగ్రో కంపెనీలో వెల్డర్?గా పనిచేస్తున్నారు. రెండు సంవత్సరాల తర్వాత ఆయన రెండవ తమ్ముడు ధనుంజయ్ కూడా అదే కంపెనీలో వెల్డర్గా చేరాడు. కొద్ది రోజుల తర్వాత మూడవ తమ్ముడు సర్వన్ కుమార్ వచ్చి రూమ్?లో ఉంటున్నాడు.20.04.2024 తేదీ రాత్రి సమయంలో, వారి బంధువులైన సంజయ్, ఓం ప్రకాష్ రాయ్?లతో కలిసి సర్వన్ కుమార్ కిరాణా సరుకులు తీసుకురావడానికి వెళ్లారు. కొద్దిసేపటికి సంజయ్ మాత్రమే రూమ్?కు తిరిగి వచ్చాడు. అనంతరం సర్వన్ కుమార్ ను వెతకడానికి వెళ్లగా ఎంవీ అగ్రో కంపెనీ సమీపంలో సర్వన్ కుమార్ తలపై ఓం ప్రకాష్ రాయ్ బండ రాయితో కొట్టి హత్య చేసి, పారిపోయినట్లు గుర్తించారు. ఈ ఘటనపై మనోహరాబాద్ పోలీస్ స్టేషన్?లో ఎస్సై కరుణాకర్ రెడ్డి గారు కేసు నమోదు చేయగా, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ కృష్ణ గారు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, కీలక సాక్ష్యాధారాలను సేకరించారు.పూర్తి సాక్ష్యాలను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి నీలిమ గారు, నిందితుడు ఓం ప్రకాష్ రాయ్కు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాస్యూటర్ వెంకటేష్ . సమర్థవంతంగా వాదనలు వినిపించగా, లైసనింగ్ ఆఫీసర్ విటల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ మహిపాల్ రెడ్డి కేసు విచారణలో సహకరి ంచారు.నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

# గుర్తుతెలియని మగ శవం లభ్యం





**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్ కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి 27** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల పరిధిలోని వెండి కోల్ గ్రామ చెరువులో మంగళవారం గుర్తుతెలియని మగ శవం మృతదేహం లభ్యమైందని పుల్కల్ ఎస్సై విశ్వజన్ తెలిపారు వయసు సుమారు 30 సంవత్సరాల వయసుగల మగ వ్యక్తి అతడు నీలం రంగు ఫుల్ కట్ అండర్వేర్ క్రీమ్ రంగు నిలువుగీతలతో ఉన్న కాలర్ లేని టీ షర్ట్ దుస్తులు ధరించి ఉన్నాడు ఈ వ్యక్తిని ఆచూకీ లేదా ఎవరైనా గుర్తిస్తే పుల్కల్ పోలీస్ స్టేషన్ కు జోగిపేట సీఐ చరవానికి తెలుపగలరని పుల్కల్ ఎస్సై విశ్వజన్ అన్నారు సంప్రదించవలసిన చరవాణి నంబర్లు 8712661837, 87126 56754, 87126 56723.

# యూత్ ఫర్ సేవ సంస్థ సహకారంతో జిల్లా ఎస్పీ బాలసదన్ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి (ఆంజనేయులు** )మంగళవారం ఉదయం యూత్ ఫర్ సేవ సంస్థ సహకారంతో జిల్లా ఎస్పీ . శ్రీనివాస రావు బాలసదన్‌లోని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు ఆర్ఐ శైలందర్ గారు బాలసదన్‌ను సందర్శించి అక్కడ ఉన్న విద్యార్థులకు మొత్తం 25 స్కూల్ బ్యాగ్?లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఐ శైలందర్ మాట్లాడుతూ విద్యే జీవితంలో అత్యంత విలువైన సంపద అని, కష్టపడి చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్కరూ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగా లని పిల్లలకు సూచించారు.అలాగే చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, మంచి అలవాట్లు అలవర్చుకోవడం కూడా అవసరమని, పిల్లలలో ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రోత్సాహక మాటలు చెప్పి, వారు సమాజానికి ఆదర్శ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ గారి సీసీ రాజేందర్, నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి శంకర్ పల్లి మున్సిపల్ నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

**- నామినేషన్లు సమర్పణకు చివరి తేదీ 30 జనవరి..**

**- ఫిబ్రవరి 11న పోలింగ్ ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు..**




**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్లు నేటి నుండి( బుధవారం నుండి) స్వీకరణ జరుగుతుందని ఎన్నికల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నామినేషన్ల పర్వం జనవరి 30 తేదీ వరకు కొనసాగుతు ఉదన్నారు. జనవరి31వ తేదీన నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. జనవరి 31న చెల్లుబాటు అయిన నామినేషన్ల జాబితా విడుదల. ఫిబ్రవరి 1వ తేదీన తిరస్కరించబడిన నామినేషన్లపై అప్పిలు చేసేందుకు వీలుంటుందన్నారు. ఫిబ్రవరి 2న అప్పిలపై తీర్పు వేలు వడుతుంది. నామినేషన్ల విత్ డ్రా తేదీ ఫిబ్రవరి 3, మధ్యాహ్నం మూడు గంటల వరకు. పోటీలో ఉండే అభ్యర్థుల చివరి లిస్టు ఫిబ్రవరి 3 వ తేదీన మూడు గంటల తర్వాత విడుదల. పోలింగ్ తేదీ 11 ఫిబ్రవరి ఉదయం 7 గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు. ఫిబ్రవరి ఫిబ్రవరి 12వ తేదీన రీపోల్ ఉంటే. పోలింగ్. ఫిబ్రవరి 13వ తేదీన ఓట్ల లెక్కింపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు. వెంటనే గెలుపొందిన అభ్యర్థుల పేర్లు విడుదల.

# రిలే నిరహార దీక్ష ముగింపులో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**వస్తవ తెలంగాణా డైలీన్యూస్ కంటోన్మెంట్/.** కేంద్ర ప్రభుత్వం వెంటనే కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం కోసం పోరాడుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మొదటి అడుగులో భాగంగా చేస్తున్న రిలే నిరహార దీక్షను ఈరోజు ముగించారు.చివరి రోజు దీక్షకు తెలంగాణ ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్, టిపిసిసి జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతి రెడ్డి, పృథ్వీ చౌదరి,బియస్పి నాయకులు రాజేందర్ గార్లు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.రిలే నిరాహార దీక్ష ముగింపు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయాలని చేస్తున్న పోరాటంలో భాగంగా కంటోన్మెంట్ ప్రజలు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు భారీ స్పందన నియోజకవర్గ ప్రజలు, మేధావులు, కవులు , కళాకారులు,నాయకుల భారీ మద్దతుతో రిలే నిరహర దీక్ష ఈ ఉద్యమం భవిష్యత్తులో మరింత రూపాంతరం చెంది వివిధ రూపాల్లో కంటోన్మెంట్ బోర్డు విలీనం కోసం పోరాటం కొనసాగుతుంది ప్రజాస్వామ్యంలో ఏదీ ఒక్కరోజులో సాధ్యం కాదు దేశ స్వాతంత్ర పోరాటమైనా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన పోరాటమైనా ఎన్నో ఏళ్ల పాటు కొనసాగి ప్రజల మద్దతుతో విజయవంతం అయ్యాయి మేము కూడా ఆ ఉద్యమాలను స్పూర్తిగా తీసుకుని ఈ కంటోన్మెంట్ బోర్డు విలీన పోరాటాన్ని భవిష్యత్తులో మేధావులు, పెద్దలందరితో చర్చించి వివిధ రూపాల్లో ఉద్యమాన్ని కొనసాగించి విలీనాన్ని సాధిస్తాం కంటోన్మెంట్ ప్రజల పోరాటంతో కంటోన్మెంట్ బోర్డులో ఎన్నికలు లేకుండా నామినేటెడ్ వ్యవస్థతో ప్రజాస్వామ్యాన్ని కేంద్ర ప్రభుత్వం ఖూనీ చేస్తున్న వైనాన్ని ఈటల రాజేందర్ గారు కూడా ఒప్పుకోకనే ఒప్పుకున్నారు ఈ రిలే నిరాహార దీక్ష ద్వారా కంటోన్మెంట్ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న తీరు రాష్ట్రవ్యాప్తంగా, జాతీయ మీడియా ద్వారా దేశవ్యాప్తంగా చర్చకు జరిగింది ఇది మా కంటోన్మెంట్ ప్రాంత ప్రజల మొదటి విజయం కంటోన్మెంట్ విలీన పోరాటానికి ఈ రిలే నిరాహార దీక్ష తొలి మెట్టు కంటోన్మెంట్ బోర్డు రాష్ట్ర ప్రభుత్వంలో విలీనం అయితే కంటోన్మెంట్ ప్రాంత ప్రజలకు ఒనగూరే ప్రయోజనాలను ఈ రిలే నిరాహార దీక్ష ద్వారా అందరికీ తెలియడం మేం సాధించిన మొదటి విజయం.ఈటెల రాజేందర్ ఇప్పటికైనా కంటోన్మెంట్ ప్రాంత ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విలీన ప్రక్రియ మొదలయ్యేలా చూడాలి భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటిస్తాం మా ప్రాంత ప్రజల పోరాటానికి మద్దతు తెలిపి సంఘీభావంగా దీక్షా శిబిరానికి వచ్చి మా ప్రాంతిప్రజల అభివృద్ధి కోసం మా అడుగులో అడుగు వేసి మా అందరికీ వెన్నుదన్నుగా నిలిచిన నాయకులు, వివిధ ప్రజా సంఘాలు, మేధావులు, కవులు, కళాకారులు అందరికీ మా నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# బాలుర వసతి గృహాలను తనికి చేసినా కమిషన్ సభ్యురాలు గోగుల సరిత.

**- పాల్గొన్నా ముప్పు శ్రీనివాస్ రెడ్డి...**





**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** ఘాట్కేసర్ సర్కిల్ లో నాగారం డివిజన్ లోని బహదూర్పూర్ మరియు సికింద్రాబాద్ బ్రాంచ్ బాలుర వసతి గృహని తనిఖీ చేసిన బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత, వారితో పాటు నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అక్కడ పిల్లల తో మాట్లాడి వారి చదువు, ఆరోగ్యం, ఆహారం, అక్కడ వసతులు గురించి అరా తీయడం జరిగింది. అక్కడ పిల్లలు చెప్పిన అన్ని విషయాలు విని స్కూల్ టీచర్స్ కి చెప్పి పిల్లలకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి అని అధికారులకు చెప్పడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలు వినియోగించుకొని పిల్లలు మంచి భవిష్యత్తు అందుకోవాలని సూచించడం జరిగింది.

# పార్టీ మారే నాయకుడు కాదు బిజెపి సిద్ధాంతాన్ని నమ్ముకున్న నాయకుడు బీర్ల సురేష్








**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** బీర్ల సురేష్: భావజాలానికి నిబద్ధతతో సాగుతున్న రాజకీయ ప్రయాణంప్రస్తుత రాజకీయాల్లో పార్టీలు మారడం, కండువాలు మార్చుకోవడం సర్వ సాధారణమైపోయిన కాలంలో, ఒకే భావజాలానికి కట్టుబడి నిరంతరం పని చేస్తూ ముందుకు సాగుతున్న నాయకులు అరుదుగా కనిపిస్తున్నారు. అటువంటి అరుదైన రాజకీయ ప్రయాణానికి ప్రతినిధిగా నిలుస్తున్న పేరు బీర్ల సురేష్. బీజేపీ సీనియర్ నాయకుడిగా, మాజీ బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడిగా, అలాగే వివిధ బీజేపీ అనుబంధ సంఘాలలో పనిచేసిన అనుభవజ్ఞుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. బీర్ల సురేష్ రాజకీయ ప్రస్థానం అధికార ఆకాంక్షలతో మొదలైనది కాదు. విద్యార్థి దశ నుంచే జాతీయ భావజాలంతో మమేకమై, సేవాభావంతో ముందుకు సాగిన ప్రయాణమది. 2001 నుండి 2005 మధ్యకాలంలో విద్యార్థిగా ఉన్నప్పుడే బీజేపీ అనుబంధ సంస్థలైన ఏబీవీపీ, విశ్వహిందూ పరిషత్ వంటి సంఘాలలో చురుకుగా పనిచేశారు. ఆ దశలోనే సంఘటనా నైపుణ్యం, భావజాల స్పష్టత, ప్రజలతో మమేకమయ్యే తత్వం అలవడింది. ఆ అనుభవమే ఆయన రాజకీయ జీవనానికి పునాది వేసింది.గత 20 సంవత్సరాలుగా బీజేపీ అనుబంధ సంఘాలలో పనిచేసిన సుదీర్ఘ అనుభవం బీర్ల సురేష్?కు ఉంది. పార్టీ మారకుండా, భావజాలాన్ని వదలకుండా కొనసాగడం ఆయన రాజకీయ నిబద్ధతకు నిదర్శనం. అధికారం ఉన్న చోటికి వెళ్లి పదవులు, పథకాలు అనుభవించే రాజకీయ ధోరణికి భిన్నంగా, ఆయన నాటి నుండి నేటి వరకు ఒకే పార్టీ, ఒకే సిద్ధాంతంతో ముందుకు సాగారు. ఈ స్థిరత్వమే ఆయనను స్థానిక రాజకీయాల్లో ప్రత్యేకంగా నిలబెడుతోంది.మండల స్థాయిలో హిందూ ధ్వజం ఏర్పాటుకు కృషి చేసిన వ్యక్తిగా కూడా బీర్ల సురేష్ గుర్తింపు పొందారు. ఇది కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, సాంస్కృతిక గుర్తింపును, భావజాలాన్ని ప్రజల్లో బలంగా నిలిపే ప్రయత్నంగా మారింది. అలాగే మెయిన్ రోడ్డు డివైడర్ ఏర్పాటు కోసం నిరంతర పోరాటం చేశారు. రోడ్డు భద్రత, పట్టణ అభివృద్ధి అంశాలను ప్రజల ముందుకు తీసుకువచ్చి, వాటిపై ఉద్యమాత్మకంగా స్పందించిన నాయకుడిగా ఆయన పేరు వినిపిస్తుంది. డబుల్ బెడ్రూమ్ ఇళ్ల అంశంలోనూ బీర్ల సురేష్ స్పష్టమైన వైఖరిని ప్రదర్శించారు. ఆ ఇళ్లు స్థానికులకే ఇవ్వాలనే డిమాండ్‌తో ఉద్యమ పోరాటాన్ని రగిలించారు. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రజలతో కలిసి పోరాటం చేసి, స్థానికులకు ప్రయోజనం కలిగేలా నిరంతరం కృషి చేశారు. ఈ ఉద్యమాత్మక పాత్ర వల్ల ఆయనకు పోరాట ప్రతిమ అనే గుర్తింపు వచ్చింది.రవాణా, మౌలిక సదుపాయాల విషయంలో కూడా ఆయన కృషి స్పష్టంగా కనిపిస్తుంది. శంకర్?పల్లి మీదుగా వెళ్లే రైళ్లను ఆపేందుకు చేసిన ప్రయత్నాలు, శంకర్?పల్లి రైల్వే బోర్డు సభ్యుడిగా రెండు సంవత్సరాలుగా పనిచేయడం ఆయన బాధ్యతాయుత పాత్రకు ఉదాహరణ. అలాగే మండలానికి ఎంఎంటీఎస్ తీసుకురావాలనే లక్ష్యంతో నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నారు. సబర్బన్ బస్సు సేవలను శంకర్?పల్లి వరకు పొడిగించాలనే ఉద్యమాన్ని కూడా ముందుండి నడిపిస్తున్నారు. ఇవన్నీ స్థానిక ప్రజల రోజువారీ జీవితాన్ని సులభతరం చేసే అంశాలపై ఆయనకు ఉన్న స్పష్టమైన అవగాహనను చూపిస్తాయి.రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా, స్థానిక సమస్యలపై స్పందించే ప్రజా ప్రతినిధిగా బీర్ల సురేష్ గుర్తింపు పొందారు. ఆయన గెలిస్తే మొదటగా వెజిటేబుల్ మార్కెట్?ను విశాలమైన స్థలానికి తరలించాలనే సంకల్పాన్ని ప్రకటించారు. ఇది కేవలం వ్యాపారులకు మాత్రమే కాకుండా, వినియోగదారులకు కూడా ఉపయోగపడే నిర్ణయంగా ప్రజల్లో చర్చకు వచ్చింది. పట్టణ అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా ఈ అంశాన్ని ముందుకు తీసుకెళ్లాలనే ఆలోచన ఆయన దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది.బీజేపీ పథకాలు, బీజేపీ సిద్ధాంతాలు, నరేంద్ర మోడీ భావజాలాన్ని ప్రతి గడపకు చేర్చడంలో ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాలు, ప్రచారాలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటూ భావజాలాన్ని ప్రజలకు వివరించే బాధ్యతను తనదిగా తీసుకున్నారు. ఉప ఎన్నికల సమయంలో దుబ్బాక, మునుగోడు, హుజురాబాద్ వంటి నియోజకవర్గాల్లో జరిగిన ప్రచారంలో పాల్గొని, పార్టీ సిద్ధాంతాన్ని గడపగడపకు చేర్చడంలో కీలక పాత్ర పోషించారు. ఆ ప్రచారాల ఫలితంగా పార్టీ అభ్యర్థులు విజయం సాధించడంలో ఆయన చేసిన కృషి స్పష్టంగా కనిపించింది.స్థానికంగా ఉండే నాయకుడిగా, ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తిగా బీర్ల సురేష్?కు ప్రత్యేక గుర్తింపు ఉంది. సమస్య వచ్చినప్పుడు స్పందించడం, అవసరమైన చోట పోరాటానికి సిద్ధమవడం, భావజాలాన్ని వదలకుండా ముందుకు సాగడం ఆయన రాజకీయ జీవితంలోని ముఖ్య లక్షణాలు. అధికార రాజకీయాలకు దూరంగా, సిద్ధాంత రాజకీయాలకు దగ్గరగాఉండేప్రయాణం భిన్నమైన నాయకుడిగా నిలబెడుతోంది.

# జవహర్ నాగర్ డివిజన్ నూతన ఎసిపి ఎస్. చక్రపాణి




**కాప్ర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి కమిషనరరేట్ లో కొత్తగా ఏర్పడిన జవహర్ నగర్ డివిజన్ కు ఏసిపి గా ఈరోజు మధ్యాహ్నం 3:00 గంటలకు ఎస్ .చక్రపాణి చార్జ్ తీసుకోవడం జరిగింది. అనంతరం ఏసిపి తన పరిధిలోని పోలీస్ స్టేషన్లో శాంతిభద్రతలు కాపాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలియజేయడం జరిగింది.

# అక్రెడిటేషన్ల జీవోను సమూలంగా సవరించాలి

**ం- ప్రెస్' స్టిక్కర్ నిబంధన తొలగించండి**

**-మంత్రి ని, స్పెషల్ కమీషనర్ ను కలిసిన టీడబ్ల్యూజేఫ్ నేతలు**



**హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ జనవరి 27:** మీడియా అక్రెడిటేషన్ల జీవో 252ను సవరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ కమీషనర్ సీహెచ్ ప్రియాంక లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య, రాష్ట్ర కో-కన్వీనర్లు తన్నీరు శ్రీనివాస్, కుడుతాడు బాపురావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ రవి కుమార్, నాయకులు శ్రీధర్, శ్రీనివాస్, రవికుమార్ తదితరులు మంగళవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, సమాచార భవన్ లో కమీషనర్ ప్రియాంక ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవో 252 సవరణ సమూలంగా జరగలేదని, మరోసారి జీవోను పున:సమీక్షించి సవరించాలని వారు కోరారు. జీవోసవరణలో కేబుల్ చానల్స్, నియోజకవర్గ స్థాయి రిపోర్టర్లకు న్యాయం జరగడం లేదని, గతంలో కేబుల్ ఛానల్స్ కు ఐఅండ్ పీఆర్ ద్వారా 12 రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్ కార్డులు, నాలుగు జిల్లా స్థాయి అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేవారని, ఈ విషయాన్ని తాము పలు తమరి దృష్టికి తీసుకువచ్చినప్పటికీ, సవరించిన జీవోలో కేబుల్ చానల్స్ అంశమే లేకపోవడం బాధాకరమని అన్నారు. యూనియన్ గా తమ అభిప్రాయాన్ని చెప్పినప్పటికీ కేబుల్ చానల్స్ విషయంలో, నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు ఇచ్చే కార్డుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని, అదే విధంగా ఎంపానల్మెంట్ లేని చిన్న, మధ్య తరహా పత్రికలకు గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చినట్లు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని, అదే విధంగా రెగ్యులర్ గా నడుస్తున్న పత్రికలను ఎంపానల్మెంట్ చేయాలని వారు మంత్రిని, కమీషనర్ ను కోరారు. 'ప్రెస్'స్టిక్కర్ నిబంధన తొలగించాలిఅక్రెడిటేషన్ కార్డు ఉన్న జర్నలిస్టులు మాత్రమే తమ వాహనాలకు 'ప్రెస్' అని రాసుకోవాలంటూ జారీ చేసిన సర్క్యులర్ ను రద్దు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కోరారు. ఈ మేరకు ఆయన, పలువురు ఫెడరేషన్ నాయకులు మంగళవారం సమాచార పౌరసంబధాల శాఖ స్పెషల్ కమీషనర్ ప్రియాంక ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సర్క్యులర్... జర్నలిస్టులను, జర్నలిజం వృత్తిని అవమానించేదిగా ఉందని, జర్నలిస్టులకు కేవలం సంక్షేమ పథకాల కోసం గుర్తింపు కార్డుగా ఇచ్చే అక్రెడిటేషన్ కార్డును జర్నలిస్టుగా గుర్తించేందుకు ప్రామాణికం చేయడం తగదని, అక్రెడిటేషన్ కార్డు ఉన్న వారే తమ వాహనాలకు "ప్రెస్"అని రాసుకోవాలనే నిబంధన సరైంది కాదని, ఈ సర్క్యులర్ నిబంధన ఇటు జర్నలిస్టుల సమాజానికి,అటు జర్నలిజం వృత్తి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని మామిడి సోమయ్య కమీషనర్ తో అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే అక్రెడిటేషన్ కార్డు కలిగి ఉన్న జర్నలిస్టులు మాత్రమే జర్నలిస్టులు కాదని, అక్రెడిటేషన్ కార్డు లేని జర్నలిస్టులు చాలా మంది ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 వేల మంది జర్నలిస్టులు వుండగా, వీరిలో సగం మందికి మాత్రమే ప్రభుత్వం అక్రెడిటేషన్ కార్డులు ఇస్తున్నదని, మిగతా సగం మంది జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు లేకుండా కేంద్ర ప్రభుత్వం ఆర్ ఎన్ ఐ (ప్రస్తుత పీ ఆర్ జీఐ) రిజిస్ట్రేషన్ పొందిన మీడియా సంస్థలు గుర్తింపు కార్డులతో పనిచేస్తున్నారని అన్నారు. ఎంపానల్మెంట్ లేని మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు ఉండవని, అంత మాత్రాన ఆ జర్నలిస్టులను జర్నలిస్టులే కాదనే విధంగా తమ వాహనాలకు ప్రెస్ స్టిక్కర్ పెట్టుకోవద్దంటూ ప్రభుత్వం నిబంధనలు విధించడం సరైంది కాదని అన్నారు. సమాజంలో నకిలీ జర్నలిస్టులను కట్టడి చేయడానికి అనేక మార్గాలున్నాయని, ప్రత్యేక రూల్స్ ద్వారా నియంత్రించవచ్చని, అలాంటి చర్యలకు తామేమీ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో అసలైన జర్నలిస్టులను అవమానించడం, అడ్డుకోవడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికే అక్రెడిటేషన్ కార్డు లేని అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో తమరు జారీ చేసిన సర్క్యులర్ "మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు"గా అంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సర్క్యులర్ నిబంధన ను వెంటనే ఉపసంహరించాలని మామిడి సోమయ్య కోరారు. దీనిపై పునరాలోచన చేస్తామని, రవాణాశాఖ అధికారులతో చర్చిస్తానని కమీషనర్ ప్రియాంక హామీ ఇచ్చారు.

# ఉత్తమ సేవ పత్రం అందుకున్న : తూప్రాన్ సీఐ రంగాకృష్ణ



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** తూప్రాన్ సర్కిల్ పరిధిలో నేర పురోగతిని వెనువెంటనే చెధించి పలు కేసులలో నిందితులకు శిక్ష పడేవిదంగా కృషి చేసినందుకుగాను తూప్రాన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగా కృష్ణ కు గుడ్ పర్ఫామెన్స్ ప్రశంస పత్రం లభించిశీది, గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మెదక్ లో జరిగిన కార్యక్రమంలో మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, చేతుల మీదగా గుడ్ పర్ఫామెన్స్ ప్రశంస పత్రం అందుకున్నారు, అదేవిధంగా పోలీస్టేషన్లో పనిచేస్తున్న కానిస్టేబుల్ సైతం ఉత్తమ సేవల గాను ప్రశంస పత్రం అందుకున్నారు.

# భారతీయ జనతా పార్టీలో చేరిన అందోల్ కృష్ణ ను స్వాగతిస్తూ సన్మానించిన చౌటకూర్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ పార్టీ నాయకులు



**చౌటకూర్//వాస్తవ తెలంగాణ న్యూస్**
**కృష్ణ కాంత్ ప్రతినిధి జనవరి 27**
సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కాంగ్రెస్ నేత మాజీ రాష్ట్ర సర్పంచుల పోరం అధ్యక్షుడు అందోల్ కృష్ణ సోమవారం జహీరాబాద్ మాజీ ఎంపీ బి బి పాటిల్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరిన సందర్భంగా మాజీ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అందోల్ కృష్ణ బిజెపి పార్టీ చేరికను స్వాగతిస్తూ మంగళవారం బిజెపి చౌటకూర్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ ఆధ్వర్యంలో పరిచయ పార్టీ లో స్వాగతం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ చౌటకూర్ భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు ఇది నిదర్శనం అని ఈ రాష్ట్రాన్ని రక్షించుకోవాలంటే బిజెపిలో చేరాలని బిజెపి తోనే బంగారు తెలంగాణ సాధ్యమని రాబోయే రోజుల్లో బిజెపి పార్టీలోకి మరిన్ని వలసలు పెరుగుతాయని రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కమలం పార్టీ విజయం సాధిస్తుందని దానికి ప్రతి బిజెపి కార్యకర్త నాయకులు సిద్ధంగా ఉండాలని కోరారు కార్యక్రమం లో మండల బీజేపీ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్, ఉప అధ్యక్షులు సాయి కృష్ణ ముదిరాజ్, కోర్పోల బీజేపీ పార్టీ అధ్యక్షులు బసవన్నగరి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు సారా రాజు కుమార్, ప్రభు గౌడ్ , మాస్టర్ రాజు, అయోధ్య దేవులపల్లి, కోర్పోల్ ప్రవీణ్ రెడ్డి ఉప సర్పంచ్ అప్పా సోషల్ మీడియా కన్వీనర్ చందాపురం దేవేందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

# ఘట్కేసర్ సర్కిల్ లో జాతీయ రోడ్డు భద్రతా మాసూత్సవాలు

**ఘట్కేసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ జిల్లా నాగారం జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను పురస్కరించుకొని జిహెచ్ఎంసి ఘట్కేసర్ సర్కిల్
కార్యాలయము లో డిప్యూటీ కమిషనర్ ఏ. వాణి మరియు పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందికి మరియు ప్రజలకు రోడ్డు భద్రత గురించి, అందుకు తగ్గా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఘట్కేసర్ సర్కిల్ లో పలు డివిజన్ అధికారులు, పోలీస్ అధికారులు






# కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి.

**- విద్యార్థులకు కార్పొరేటర్‌రజితాపరమేశ్వర్‌రెడ్డి పిలుపు**
**- సాగర్ గ్రామర్ స్కూల్‌లో ఘనంగా వేడుకలు**
**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**

దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రాత్రి నిర్వహించిన ప్ర?త్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా సంస్థ?ల?ను తీర్చిదిద్దుతున్నారని గుర్తు చేశారు. ఒకప్పుడు విద్య కొందరికే అందుబాటులో ఉండేదన్నారు. కానీ, నేడు అంద?రికీ విద్య?ను





మేడ్చల్ జిల్లా ఉప్పల్ విద్యార్థులుగా కలలు కనండి.. వాటిని సాకారం చేసుకునేందుకు పట్టుదలతో చదవాలని ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇదే మాట మ?హానుభావుడు అబ్దుల్ కలాం ఆనాడే అన్నారని గుర్తు చేశారు. ఉప్పల్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్‌లో గణతంత్ర నేటి సమాజంలో అన్ని రంగాలలో పోటీ పెరిగిందని దానిని అధికమించేలా విద్యార్థులు చదువుకోవాలని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి సూచించారు. మనం పోటీ పడాల్సింది ప్రపంచంతోనేనన్నారు. అందుకు మీలాంటి విద్యార్థులే సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అందుకే సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో అందుబాటులోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ బట్కిరి ధన్నాగర్ , స్వప్న , గౌరిగే మల్లేష్ , సల్లా ప్రభాకర్ , మంద సుమన్ రెడ్డి , పూజల హనుమత్ , రఘు గుప్తా ,ప్రశాంత్ రెడ్డి , బాబీ ,రంగుల శేఖర్ , చిన్న పాల్గొన్నారు.

# మేయర్ చేతుల మీదుగా ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు చెక్కుల పంపిణీ చేసినా బి ఎల్ ఆర్..





**ఉప్పల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి చేతుల మీదుగా ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు 5 లక్ష రూపాయల చెక్కులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య అనేది సమాజాభివృద్ధికి పునాది అని, ముఖ్యంగా వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకుండా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అని మేయర్ విజయ లక్ష్మి అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి వైద్యులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు , మహేష్ గౌడ్ , రాజు కుమార్ , సీత రాము కాలనీ అధ్యక్షుడు రమేశ్ విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీతమ్మ కోనేటి సాక్షిగా..



తాతను స్పెషల్ వార్డ్‌లో జాయిన్ చేసారు. రాత్రి పది దాటింది, లైట్లు తీసేసారు. చీకటిలో నీలం రంగు చిన్నిచిన్ని లైట్లు వెలుగుతున్నాయి. రాత్రి నిద్రను చప్పరించడానికి సిద్ధపడింది. ఆ కాంతిలో తాత వెండి జుట్టు మెరుస్తోంది. ఆయినకు ఇప్పుడు ఎనభై యేళ్లు దాటాయి. కళ్లు తెరిచినప్పుడల్లా అడుగుతున్నాడు..'రైలుబండి, చీకటి, కమల' అని.. ఒక్కోసారి ఒక్కోలా..మరోసారి ఆ మాటలూ ఉండటం లేదు.'ఆమె వచ్చిందా?"నన్ను చూడటానికి రాదులే!'రైలు దిగి వెళ్లిపోయింది. మళ్లీ కనిపించలేదు'..తాత అట్లా అడగడం ఇది మూడోసారి. లైట్ల వెలుగులో వార్డులోనే తాత మంచం.. గాలికి ఊగుతున్నట్లుగా అనిపించింది. ఒకప్పటి సత్యానికి, ఇప్పుడు గడ్డం వరకూ దుప్పటి కప్పారు. పొడవైన మనిషి, కళ్లు తెరిచి పైకి చూశాడు. స్పష్టంగా కాకపోయినా అన్నీ కనిపిస్తాయి. ఒక్క కమల తప్ప. లోకం నిజాయతీగా ఉన్నప్పుడు సత్యం పుట్టాడు. ఇప్పుడు దుప్పటి కింద సత్యం శరీరం.. ప్రాణంతో ఒకరికోసం ఎదురు చూస్తోంది."తాతా! నిద్రపోతున్నావా?"మనవరాలు కిమీ చెయ్యి పట్టుకుని కదిపి..తల అడ్డంగా ఊపాడు తాత."కమల ఊరికి నన్ను తీసుకుపోతావా".."ఎక్కడుంది తాతా?"తెలీదన్నట్టు చెయ్యి తిప్పాడు.విజయనగరం స్టేషన్?లో రైలు కదులుతోంది. అది దాటిపోతే ఉదయం వరకు మరో రైలు లేదు. పరుగెత్తుకుంటూ వెళ్లి రైలు ఎక్కేసాను. అది నాకు అలవాటే, ఇరవై రెండేళ్ల వయసులో అదో సాహసంగా భావించే వాడిని. ఆయాసంతో కాసేపు గేటు దగ్గర ఆగాను. ఇంతలో హడావుడిగా ఒక అమ్మాయి నా భోగీ ముందు పరుగెడుతూ.. రైలు ఎక్కడానికి ప్రయత్నిస్తోంది. చెయ్యి జారిపోతున్నా పట్టువదలడం లేదు. హఠాత్తుగా ఆమె చెయ్యి పట్టుకొని పైకి లాగేసాను. ఇద్దరం ఒకరి ముఖాల్లోకి మరొకరం చూసుకున్నాం. మేమిద్దరం గమనించలేదు.. ఆ భోగీలో కరెంట్? లేదని. అంతా చీకటి. స్టేషను దాటిపోయే వరకూ మాకా విషయం తెలియదు. ఆ ప్యాసింజర్? రైల్?లో సీటుకోసం వెతికి.. ఇద్దరం ఎదురెదురుగా కూర్చున్నాం. నేను కొంచెం సిగ్గుతో ముడుచుక్కూర్చున్నాను."నువ్వెంత వరకు".. అన్నాను తనతో."కంఠకాపల్లి".. అంత చీకట్లోనూ గొంతులో భయం లేకుండా పలికింది."నీ పేరు".. అని అడిగాను."కమల.. డిగ్రీ సెకండ్? ఇయర్? చదువుతున్నాను. మీ పేరేమిటో చెప్పలేదు".. అంటూ మృదువుగా అడిగింది."నా పేరు సత్యం.. డిగ్రీ ఫైనల్? ఇయర్? చదువుతున్నాను".. అన్నాను.ఒకేసారి ఇద్దరం రైలు కిటికీ నుంచి బయటికి చూసి నవ్వుకున్నాం.. గాలికి ఊగే చెట్లను చూసి. ఆమె ముఖం ఒక అస్పష్ట దృశ్యంలా కనిపించింది.బయట గాలికి ఆమె ముంగురులు ఎగిరి పడుతున్నప్పుడు వెనక్కి తోసుకుంటోంది. మౌనంతో సాగే ఈ ఇద్దరి ప్రయాణం.. మా జీవితంలో స్మృతుల సెగగా మారుతుందని ఆ క్షణం తెలియదు. ఆమె గలగలా మాట్లాడుతుంటే నన్ను నేను మరిచిపోయి.. అలా చూస్తుండి పోయాను. ఇంతలో ఏదో స్టేషన్లో రైలు ఆగింది. బయట లైట్ల కాంతి వెలుతురులో అప్పుడు చూసాను.. ఆమె అందమైన ముఖాన్ని. కళ్లమీద విశాలమైన నుదురు, ఆ నుదుటి మీద వెన్నెల ఆరబోసినట్లుంది. మా పరిచయం ఈ రాత్రిని బరువుగా మోస్తోంది. మా మాటల ఇష్టాన్ని చరిత్ర గోడలపై దశాబ్దాలపాటు రాస్తుందేమో. ఇంతలో బ్యాగులో పెన్నూ, కాగితం తీసి.."మీ అడ్రస్? రాయరా?".. అని అడిగింది.ఆమె మాట గొంతుకీ, పెదవులకీ మధ్య దోబూచులాడుతూ మధురంగా పలికింది."మీరు దిగి వెళ్లిపోయాక.. ఈ చీకటి భోగీలో ఒంటరిగా ప్రయాణం చెయ్యలేను. ప్రయాణికులు ఉన్న మరో భోగీలోకి నన్ను ఎక్కించండి"..నేను నా చిరునామా రాసిచ్చాక ఆమె కళ్లలో ఏదో ఆశ కనిపించింది. మౌనంతో నా హృదయం బరువెక్కింది. నా స్టేషన్? సమీపించే కొద్దీ గుండె వేగం పెరుగుతోంది. ఈ రైలు.. వేకువదాకా నా గమ్యాన్ని సమీపించకపోతే బాగుండునని నా మనసు ఆత్రుత పడుతోంది. కాసేపు మౌనంగా కళ్లు మూసుకున్నాను. ఇంతలో ఆమె.."మీ మౌనంతో మీ ఊరు దాటిపోయేలా ఉన్నారు. ఇప్పుడే ఏదో వంతెన దాటింది. అందుకే మిమ్మల్ని ఒకసారి పిలిచాను" అంది.ఇంతలో నేను దిగాల్సిన స్టేషన్? వచ్చేసింది. మరో భోగీలోకి ఆమెను ఎక్కించి, నవ్వుతూ చేతులూపాను. వర్షం కురిసిందేమో.. నేలంతా తడిగా ఉంది.నువ్వు వెళ్లలేవని చెప్తూ.. భారమైన అడుగులు బరువుగా ముందుకు పడుతున్నాయి.డాక్టర్? గారి చేతిలో రిపోర్ట్? ఉంది."కిమీ.. నువ్వు డాక్టర్?వి కాకపోతే మరోలా చెప్పేవాడ్ని. మీ తాతయ్యకు ఇకపై పరీక్షలు, మందులు అనవసరం. నీకు తెలుసు కదా!"."అవును సార్?".."తాతకు ఎక్కువ టైం లేదని తెలుసు. అందుకే ఆయనకు ఏం కావాలో అది పెట్టమంటున్నాను. ఆయనకి ఏవో.. ఎప్పటివో జ్ఞాపకాలున్నాయి. ఆయన ఈ చివరి దశలో ఎన్నో ఏళ్ల నాటి గత జ్ఞాపకాన్ని చూసి ప్రశాంతంగా వెళ్లిపోవాలనుకుంటున్నాడు".రిపోర్ట్? చూడగానే కిమీకి తెలిసిపోయింది. మెల్లిగా నడుచుకుంటూ, వార్డులోకి వెళ్లి తాత పక్కన కూర్చుందామె. కళ్లు మూసుకుని పడుకున్నాడతను. ఆమె కూర్చోగానే ఆమె చేతి కోసం వెతుకుతున్నాడు. ఆమె చెయ్యి తీసుకుని రెండు చేతులతో గట్టిగా పట్టుకున్నాడు."తాతా.. ఎలా ఉంది? ఇప్పుడు" అడిగింది."కిమీ! డాక్టర్? గారు ఏమన్నారు?" చిన్నగా నవ్వుతూ తిరిగి ప్రశ్నించాడు తాత."నువ్వు బాగా నీరసపడిపోయావు. సమయానికి తిని, క్రమం తప్పకుండా బిళ్లలు వేసుకోమని చెప్పారు"."నువ్వూ డాక్టరమ్మవే కదా! అబద్ధం చెప్పకూడదు. నా టైం సత్యం ఒంటరిగా నదివైపు చూస్తూ కూర్చున్నాడు. ఒడ్డునే వందేళ్లు దాటిన నిద్ర గన్నేరు చెట్టు కింద పడవలు కట్టి ఉన్నాయి. రేవులో జాలర్లు, ఎవరి పనిలో వారున్నారు. ఈ నది విశాలంగా వొంపు తిరిగి నీలంగా ఉంది. గట్టుని తాకుతూ వెళ్తోంది.నేనూ, కమల పరిచయమయ్యి అప్పటికే ఆరు నెలలయ్యింది. ఎన్నో ఉత్తరాలతో ఇద్దరం మాట్లాడుకుంటూనే ఉన్నాం. తలుచుకోకపోతే ఇదో కలలాగే ఉంది. తను చదువుకుంటూ నివసించే చోటికి నన్ను చాలాసార్లు పిలిపించుకుని.. ఆప్యాయత, అనురాగాలు కురిపిస్తుంది. కాలేజీకి రెండు రోజులు సెలవులు వస్తే, ఆమె దగ్గరికే వెళ్లిపోయేవాడిని. ఆ రెండు రోజులూ తనతో ఉన్నంతసేపూ నక్షత్రాల లోకంలో విహరించినట్లు ఉండేది. ఆదివారం బద్ధకంగా నిద్రలేచేవాడిని. అది ఓ భయంలేని నిశ్శబ్దపు నిద్ర. లేచి చూసేసరికి తను స్నానం చేసి.. నాకోసం టిఫిన్? రెడీగా చేసి ఉంచేది. ఒక ఆదివారం రోజు మేమిద్దరం కలిసి రామతీర్థం బయలుదేరాం. నెల్లిమర్లలో బస్సు దిగి అక్కడికి వెళ్లడానికి ఏ రవాణా సౌకర్యాలు లేవు. రాముడు-సీతమ్మ వారితో కలిసి వనవాసం చేసిన కొండమీద కూర్చున్నాం. సీతమ్మ వారు స్నానం చేసిన కోనేరులో నీళ్లు పసుపు రంగులో ఉన్నాయి. ఆ నీళు ఇద్దరం నెత్తిమీద చల్లుకున్నాం. కొంచెం దూరంలో సూది కొండమీద ఉన్న రాముడి పాదాలను దర్శించుకుందామని బయలుదేరాం. ఏనుగు ఆకారంతో ఉన్న పలుకు రాయిమీద రాముని పాదాలు చేతులతో కళ్లకు అద్దుకుని నమస్కరించుకున్నాం. ముసురు మేఘం కింద మా తలలపై చినుకుల వర్షం కురిసిందపుడు. ఆనందంతో ఇద్దరం ఒక్కసారిగా గట్టిగా హత్తుకున్నాం. సన్నని వర్షంలో తడుస్తూ గుబురు చెట్టు కింద తల దాచుకున్నాం. ఈ ఏకాంతంలో కలిసిన మాకు ఒంటరితనం దూరమైంది. మధ్యాహ్నకాశపు గాలికి రెక్కలు మొలిచాయి. ఆకలి, మొలకెత్తే ఒక్క భూమికే కాదు.. మా ఇద్దరిలో ఆకలి మొదలైంది."సత్యం! రాముడు సీతతో నడయాడిన ఈ కొండమీద. నీ ఒడిలో పడుకొని, స్వర్గపు సంగీతాన్ని వినాలనుకుంటున్నాను".. అంటూ ఒడిలో వాలిపోయింది."నా తనువు ఈ అణువులో కలిసిపోయే వరకూ నన్ను నిద్రలేపకు. ఇలాగే పడుకోనీ. ఒకవేళ నేను చివరిదాకా రాలేకపోతే నా జ్ఞాపకాల అడుగులను నీతో చివరిదాకా తీసుకెళ్తావు కదూ!"..నేను చిన్నగా నవ్వి తలదించుకొని, ఆమె నిశ్శబ్దపు ముఖాన్ని దగ్గరికి లాక్కుని.. జీవం తొలగిపోని శక్తితో తనను జీవితాంతం ఇలాగే చూసుకుంటానని గోముగా తలనిమిరాను. నా చేతుల స్పర్శను తన గుండెకు హత్తుకుని తనను తాను మరచి పోయింది. ఆమె కళ్లలోకి చూసిన నాకు.. ఆమె చిరకాలపు సుఖతలంపై నిద్రిస్తున్నట్లుంది. వర్షంలో చెట్టుపై తడిసిన పూలు.. గాలికి ఎగిరొచ్చి మీద పడుతున్నాయి. ప్రేమతో దగ్గరికి వచ్చిన ఆ పూలను చేతితో తీసుకొని, ఆమె తలలో
"సత్యం.. ఇది కల కాదుగా!! ఇప్పుడు మనం వేరే లోకపు వెన్నెల్లో పరదా పరుచుకుని పడుకున్నట్లుంది. ఈ స్మృతిని నా చితిదాకా మోస్తానని మాటివ్వు".. అంటూ నా చేతిని తన చేతిలోకి తీసుకుని.."నీకో బహుమతి తెచ్చాను" అంటూ బ్యాగులోంచి లాకెట్?తో ఉన్న బంగారు గొలుసు తీసి నా చేతిలో పెట్టింది."అబ్బో! చాలా బరువుగా ఉందే.. చాలా ఖరీదైన బహుమానం తెచ్చావే!"."సత్యం! ఆ లాకెట్టు ఒకసారి తెరిచి చూడు. నా హృదయం నీకు కనిపిస్తుంది. ఇది జీవితాంతం నీ హృదయం మీద వేలాడుతూ ఉండి పోవాలని..

# జీతాల కోసం రూ.కోట్లలో అప్పులు మరి లాభాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి

**సింగరేణి :** సంస్థ చూపుతున్న లాభాల గణాంకాలు, ఆర్థిక పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం లోతుగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. నెల నెలా ఉద్యోగుల జీతాలకు, నిర్వహణ వ్యయాలకు చెల్లించడానికే సొమ్ములేక బ్యాంకుల నుంచి ఓవర్‌డ్రాఫ్ట్ పేరిట ఒక్కో నెలలో రూ.200 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు అప్పులు తెస్తున్న ఈ సంస్థకు, రూ.వేల కోట్ల లాభాలు ఎక్కడి నుంచి వస్తున్నాయని కేంద్ర బొగ్గు శాఖ ఆరా తీసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.సింగరేణి వాటా 10 శాతం కూడా లేదు : పదేళ్లుగా ఈ సంస్థ బయటికి చూపుతున్న ఆర్థిక గణాంకాలు, ప్రకటిస్తున్న లాభాల్లో వాస్తవాలన్నీ సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. దేశంలోని అన్ని బొగ్గు కంపెనీల మొత్తం ఉత్పత్తిలో సింగరేణి వాటా 10 శాతం కూడా లేదు. పైగా కోల్? ఇండియా, మహానది కోల్‌ఫీల్డ్స్ వంటి ప్రధాన కంపెనీల బొగ్గు రేటు కన్నా సింగరేణి వసూలు చేస్తున్న ధర 100 శాతం అధికంగా ఉంటోంది. ఇంత భారీగా ధరలు వసూలు చేస్తున్న సంస్థ, నెలనెలా బ్యాంకుల నుంచి రుణాలు ఎందుకు తెస్తోందని కేంద్రం ఆరా తీసినట్లు తెలుస్తోందిసింగరేణి సంస్థలో రూ. కోట్లలో అప్పులు - మరి లాభాలు ఎక్కడి నుంచి వస్తున్నాయని కేంద్రం ఆరా! విద్యుదుత్పత్తి సంస్థలపై ఆర్థిక భారం : సింగరేణి నుంచి ఇంత ఎక్కువ ధరలకు బొగ్గును కొంటున్న తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల విద్యుదుత్పత్తి సంస్థలపైనా అధిక ఆర్థికభారం పడుతోందని కేంద్ర విద్యుత్‌శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ అధిక ధరలతో సగటు విద్యుదుత్పత్తి వ్యయం పెరిగి అంతిమంగా ప్రజలు చెల్లిస్తున్న కరెంటు ఛార్జీలపైనే ప్రభావం పడుతోందని భావించినట్లు




తెలిపింది.అత్యధికంగా తెలంగాణ జెన్‌కోకే : దక్షిణాది రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర విద్యుదుత్పత్తి సంస్థలకు, ఎన్టీపీసీ ప్లాంట్లకు సింగరేణి బొగ్గు విక్రయిస్తోంది. సంబంధిత బిల్లులను మాత్రం వసూలు చేయలేకపోతోంది. ప్రస్తుతం తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటకల విద్యుదుత్పత్తి సంస్థలు రూ.51,149 కోట్ల బిల్లులను సింగరేణికి బకాయి పెట్టినట్లు కేంద్రం గుర్తించింది. వీటిలో అత్యధికంగా తెలంగాణ జెన్?కో నుంచి రూ.20,952 కోట్లు, ఇదే రాష్ట్రానికి చెందిన డిస్కంల నుంచి రూ.27,379 కోట్లు సింగరేణికి పదేళ్లుగా బకాయి పడ్డాయి.మరి కారణం ఇదేనా! : సింగరేణికి మంచిర్యాల జిల్లా పెగడపల్లిలో 1,200 మెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రం ఉంది. ఇక్కడ ఉత్పత్తి చేస్తున్న కరెంటు మొత్తాన్ని తెలంగాణ డిస్కంలకే విక్రయిస్తున్నా, ఈ బిల్లులను ఎందుకు వసూలు చేయడం లేదని కేంద్రం ప్రశ్నించినట్లు సమాచారం. కేంద్ర విద్యుత్?శాఖ నిబంధనల ప్రకారం కరెంటు సరఫరా చేసిన తర్వాత నెలవారీగా బిల్లును చెల్లించాలని విద్యుత్కేంద్రం నుంచి డిస్కంకు నోటీసు జారీ చేయాలి. ఇది అందుకున్న 90 రోజుల్లోగా ఏ డిస్కం అయినా తప్పనిసరిగా మొత్తం బిల్లు కట్టాల్సిందే. లేకుంటే కరెంటు ఉత్పత్తి, సరఫరా నిలిపివేసే అధికారం విద్యుత్కేంద్రానికి ఉంటుంది. కానీ, సింగరేణితో పాటు తెలంగాణ డిస్కంలు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోనే ఉండటంతో కరెంటు సరఫరా నిలిపివేయకుండా కొనసాగిస్తున్నందునే డిస్కంల నుంచి రావాల్సిన బకాయిలు రూ.27,379 కోట్లకు చేరాయి.ఇన్ని బకాయిలుండగా నిధులెలా? : ఇలాగే బొగ్గు కొన్న తెలంగాణ జెన్‌కో కూడా రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నందునే రూ.20,952 కోట్లు చెల్లించకున్నా బొగ్గు సరఫరా నిలిపివేయలేకపోతున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి. ఈ స్థాయిలో బకాయిలుంటే ఇక వ్యాపార విస్తరణకు నిధులెక్కడి నుంచి సర్దుబాటు చేస్తారని, లాభాలు ఎలా చూపిస్తున్నారని సింగరేణి అధికారులను కేంద్రం ప్రశ్నించినట్లు సమాచారం. బొగ్గు, కరెంటు ఉత్పత్తి, విక్రయాలు, బిల్లుల వసూళ్లన్నీ పక్కాగా ఉన్నట్లు రికార్డుల్లో రాస్తూ లాభాలు చూపుతున్న సింగరేణి సంస్థ అభివృద్ధి, వ్యాపార విస్తరణ, నెలనెలా జీతాలు, నిర్వహణ ఖర్చులకు అప్పులు తెస్తూ బ్యాంకులకు వడ్డీలు చెల్లిస్తోందని అధికారవర్గాలు తెలిపాయి.

# అసంపూర్తి పనులు పూర్తి కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి



**చండూరు, జనవరి 27 :** అసంపూర్తి పనులు పూర్తి కావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం చండూరు మున్సిపాలి టీలో చండూరు మున్సిపాలిటీ ఎన్నికల సమన్వ యకర్త, సూర్యాపేట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్‌తో కలిసి కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అనే వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. మున్సిపాలిటీలో కార్యకర్తలు, నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రారంభమై నేటికీ అసంపూర్తిగా వున్న దోభి ఘాట్, సమీకృత మార్కెట్, మున్సిపల్ భవనం, స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. నియోజక వర్గ ప్రజలకు బీరు, బిర్యాని రాజకీయాలు పరిచయం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఇప్పుడు మద్యం అమ్మకాలపై నిబంధనలు పెట్టడం విడ్డురంగా ఉందన్నారు.మద్యం అమ్మకాల సమయంపై ప్రభుత్వంతో మాట్లాడకుండా తన గుండాలతో వైన్స్ లపై దాడులు చేయించడం ఎందుకని ప్రశ్నించారు. రాని మంత్రి పదవి గురించి పదే పదే మాట్లాడటం కంటే యూరియా, పెన్షన్లు, యువతులకు ఇస్తామన్నా స్కూటీలు, పద్మశాలీల రుణ మాఫీ, త్రిఫ్ట్ రంగులు, నూలుపై సబ్సిడీలపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. తమ పార్టీ కార్యకర్తలను, ప్రజా ప్రతినిధులను బెదిరించి కాంగ్రె స్‌లో చెర్చుకోవడానికి ఎమ్మెల్యే ప్రయత్నిస్తుండని, ఉద్యమ పార్టీలో ఉన్న తాము అటువంటి బెదిరిం పులకు బయపడమన్నారు. రాష్ట్రంలో తక్కువ జనాభా ఉన్న చండూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చండూరు రూపురేఖలు మార్చాలని రూ.40 కోట్ల అభివృద్ధి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. త?మ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రారంబించిన ఆయా పనులను ప్రస్తుత ఎమ్మెల్యే నేటికీ పూర్తి చేయలేకపోయారన్నారు. మున్సిపల్ ప్రజల తాగునీటి సమస్యను తీర్చడానికి రూ.12 కోట్ల అమృత్ నిధులు మంజూరు చేయించిన?ట్లు చెప్పారు. 30 పడకల ఆస్ప త్రికి నిధులు మంజూరు చేసినా నేటికీ పనులు ప్రారంభించలేదు కానీ వంద పడకల ఆస్పత్రి అంటూ ఎమ్మెల్యే ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. తన రాజీనామా ద్వారానే నియోజ కవర్గానికి వచ్చాయంటున్న ఎమ్మెల్యే దమ్ముంటే మళ్లీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం లేదు

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

**వరంగల్:** వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలంలేదని రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపలిటి 10 డివిజన్ మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్ సహా మరో 50మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి దయాకర్‌రావు బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా కేసిఆర్? వైపు చూస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండ ప్రజలలో విశ్వాసం కోల్పోతుందన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు.



అధికారంలోకి వచ్చి రేండేళ్ల గడిచిన్పటికి వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే కేఆర్? నాగరాజు మున్సిపల్ ఎన్నికల ముందు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం విడ్డురంగా ఉందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని తగిన గుణపాఠం చెప్పుతారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఒక్కటి లేదని ఎం మోహంతో ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని ఎద్దెవా చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గోధుమల మధు, వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జీ చింతల యాదగిరి, మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, మాజీ ఎంపిపి అప్పారావు, సిలువేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, వార్డుల ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో నామినేషన్ల అవకతకలకు పాల్పడిన అభ్యర్థులపై కేసులు నమోదు చేయాలి



**టేకులపల్లి, జనవరి 27 :** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని సులానగర్ పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్ల సమర్పణలో అవకతవకలకు పాల్పడి విజయం సాధించిన ముగ్గురు అభ్యర్థులపై కేసులు నమోదు చేయాలని సులానగర్ గ్రామస్తుడు నరసింగం చరణ్ కుమార్ అన్నారు. టేకులపల్లి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సులానగర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నేర చరిత్ర, అభి యోగాలు కలిగి ఉన్న అభ్యర్థులు, ఎన్నికల రిటర్నింగ్ అధికారి స్టేజ్1లో కుమ్మక్కై య్యారని తెలి పారు. నామినేషన్ పత్రాల్లో ఏ కేసులు లేవని, వారిపై ఉన్న కేసుల వివరాలు బహిర్గ తం చేయ కుండా ఎన్నికల్లో పోటికి అర్హత సాధించి అక్రమ విజయం సాధించారన్నారు. అభ్యర్థుల నేర చరిత్ర కు సంబంధించిన ఆధారలతో టేకులపల్లి ఎస్ హేచ్ ఓ, పోలీస్ ఉన్నతాధికారులకు పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చినా నేటి వరకు ఎటువంటి కేసులు నమోదు చేయలేదని ఆరోపించారు.సులానగర్ పంచాయతీలో సర్పంచ్ గుగులోత్ లక్ష్మా నాయక్, ఉప సర్పంచ్ చెన్నయ్య, 5వ వార్డు మెంబర్ బానోత్ సరిలాల్ తమ నామినేషన్ పత్రాల్లో పేజీ నెంబర్ 5 వారిపై నేరాలు లేవని, పేజి నెంబర్ 11లో ఏ విషయాన్ని రహస్య పరచలేదని ఇద్దరు సాక్షులు కూడా సెల్ఫ్ డిక్లరేషన్ పై సంతకం చేశారన్నారు. నేర చరిత్ర కలిగిన వారికి సాక్షి సంతకాలు పెట్టిన వారిపై గత నెల 24 నుండి పలుమార్లు ఫిర్యాదులు చేసి ఇల్లెందు కోర్టు నుండి ఈ నెల 11న రిఫర్ అయి నప్పటికి టేకులపల్లి పోలీసులు, ఎస్‌ఎచ్‌ఓ స్పందించ?లేదని ఆరోపించారు. న్యాయస్థానం సూచ^నలు పరిగణలోకి తీసుకుని వెంకటనే నేరస్తులపై కేసు నమోదు చేయాలని ఆయ?న డిమాండ్ చేశారు.

# ధిక ఫీజులతో దోచుకుంటున్నారు అంతా దొంగలే

**నల్లగొండ, జనవరి 27:** కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే సదరు స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తా'.'నేను ప్రధాని నరేంద్ర



మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతా. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్?లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు.

# సంగారెడ్డి రిజిస్ట్రార్ ఆఫీస్‌ను తరలిస్తే ఊరుకునేది లేద జగ్గారెడ్డి వార్నింగ్



**సంగారెడ్డి, జనవరి 27:** సంగారెడ్డి జిల్లాలో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు విషయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి రిజిస్ట్రేషన్ శాఖ అధికారులపై ఆయన మండిప డ్డారు. అక్కడి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాల యాన్ని 'ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పఠాన్?చెరు నియోజకవర్గం కర్ధనూర్?కు తరలించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు.సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని జగ్గారెడ్డి హెచ్చరించారు. అవసరమైతే అక్కడ ఉన్న పఠాన్?చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పఠాన్?చెరుకు తీసుకెళ్లవచ్చని సూచించారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ(రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితోఖ అధికారులు 'ఇది కేవలం సూచన కాదు.. హెచ్చరికగా పరిగణించాలి' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# ప్రమాదాలు జరిగినప్పుడే హడావిడి ఇప్పటి వరకు కమిటీ జాడే లేదు

**హైదరాబాద్:** నగరంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడే ప్రభుత్వ యంత్రాంగం హడావిడి చేస్తోంది. అనంతరం ఆ ముందస్తు జాగ్రత్తలను పట్టిం చుకోవడం లేదు. నగరంలోని వాణిజ్య ప్రాంతాలు పాతబస్తీ, సికింద్రాబాద్‌లోని వారసత్వ కట్టడాలు చాలా ఉన్నాయి. ఆ పాత భవనాల్లో అగ్ని ప్రమాదాలు జరిగితే నియంత్రించడానికి కష్టం అవుతుంది. దీంతో అగ్నిమాపక వ్యవస్థను బలోపేతం చేస్తామం టూ అధికారులు చెబుతూనే ఎప్పటికప్పుడు మర్చిపోతు న్నారు.గత ఏడాదిలో గుల్జార్‌హౌస్ ఘటనలో 17 మంది సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనపై విచారణ కమిటీ నియమిం చడంతో పాటు ఐదు ప్రభుత్వ శాఖలతో కమిటీ ఏర్పాటు చేస్తామని జిల్లా ఇన్?ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రమాదం జరిగి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఆ కమిటీ జాడే లేదు.ఐదు శాఖల ఉన్నతాధికారులతో కమిటీ : గుల్జార్‌హౌస్ ఘటన అనంతరం జీహెచ్?ఎంసీ, అగ్నిమాపకశాఖ, రెవెన్యూ, పోలీసు, హైడ్రా ఉన్నతాధికారులతో కమిటీ వేయాలని నిర్ణయించారు. అధికారులు పాతబస్తీ, సికింద్రాబాద్ సహా ఇతర ప్రాంతాల్లోని పాత భవనాలు, ఇళ్లను స్వయంగా పరిశీలిస్తారని వివరించారు. అగ్నిమాపక శాఖ, పోలీసులు మొదట్లో కమిటీ ఏర్పాటుకు ముందుకొచ్చినా కార్యరూపం మాత్రం దాల్చలేదు. ఇప్పుడు జాగ్రత్తలు పాటించకపోతే అంతే సంగతులు! : నాంపల్లిలో ఫర్నీచర్



దుకాణంలో అగ్నిప్రమాదం జరిగిన భవనమే కాదు, దాని చుట్టూ 50 ఏళ్లకు పైబడిన భవనాలున్నా యి. వాటిల్లో పాత విద్యుత్తు తీగలనే వాడుతున్నారు. ఇలాంటివి పాతబస్తీలో పత్తర్‌గట్టీ, మదీనా మార్కెట్, లాడ్‌బజార్ చెత్త బజార్, సర్దార్‌మహల రోడ్డు మార్గాల్లో 1000కి పైగా భవనాలు ఉన్నాయి.నాంపల్లి అగ్ని ప్రమాద దర్యాప్తు వేగవంతం : నాంపల్లి స్టేషన్ రోడ్డులోని శనివారం బచ్చాస్ ఫర్నీచర్ దుకాణంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. అబిడ్స్ సీఐ పరశురామ్ కేసు నమోదు చేశారు. ఏసీపీ ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో దర్యాప్తు మొదలుపెట్టారు. షోరూం రెండు సెల్లార్లు, ఐదు అంతస్తుల భవనాన్ని పోలీసు, అగ్నిమాపక, హైడ్రా అధికారులు తమ ఆధీనంలోకి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. అంతేకాదు జేఎన్?టీయూ నిపుణుల బృందం సోమవారం మరోమారు ఘటనా స్థలాన్ని సందర్శించింది. ఫోరెన్సిక్?, ఫింగర్ ప్రింట్స్ నిపుణుల బృందం వివరాలు సేకరించింది. ప్రస్తుతం పోలీసులు పికెట్?ను ఏర్పాటు చేసి అక్కడికి ఎవరినీ అనుమతించడం లేదుమంటల వేడికి కాపాడలేకపోయిన కార్మికుడు : ప్రమాదంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు అఫ్జల్‌గంజ చెందిన దినేశ్ చేసిన సాహసాన్ని నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ ప్రశంసించి సత్కరించారు. అయితే ఈ కుర్రాడు ఫర్నీచం దుకాణాల్లో కార్మికుడిగా పని చేస్తుంటాడు. దినేశ్‌కు అక్కడున్న వారితో పరిచయాలున్నాయి. యాదయ్య పిల్లలు ప్రణీత్?, అఖిల్?ను రోజూ పలకరించేవాడు. స్నేహితుడి నుంచి ప్రమాదం గురించి ఫోన్? రాగానే హిమాయత్‌నగర్ నుంచి నాంపల్లికి వచ్చానని దినేశ్? తెలిపారు. పిల్లలు మంటల్లో చిక్కుకున్నారని తెలిసి లోపలకు వెళ్లినట్లు చెప్పారు. అప్పటికే పొగ ఎక్కువ కావడం, ఆ మంటల వేడి తట్టుకోలేక బయటకు వచ్చానని, పిల్లల్ని కాపాడలేక పోయానంటూ యువకుడు భావోద్వేగానికి గురయ్యాడు.

# మేడారానికి దారులు ఇలా



**ములుగు:** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం(వీవఝుతీఝఎ)లో ఈ నెల 28 నుంచి 31వరకు జరగనున్న సమ్మక్క- సారలమ్మ మహా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం పోలీసులు ప్రత్యేక ర్యూట మ్యాప్‌ను రూపొందించారు. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, జనగామ, వరంగల్ నుంచి ప్రైవేటు వాహనాల్లో వచ్చే భక్తులు వరంగల్ మీదుగా ములుగు, పస్రా, వెంగళాపూర్, నార్లాపూర్ మీదుగా మేడారంలో ఏర్పాటు చేసిన పార్కింగ స్థలాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. వీరు తిరుగు ప్రయాణం నార్లాపూర్, బయ్యక్కపేట, కమలాపూర్ క్రాస్, భూపాలపల్లి మీదుగా వెళ్లాల్సి ఉంటుంది.ఇక మహారాష్ట్ర, కాళేశ్వరం, భూపాలపల్లి, మంచిర్యాల, గోదావరిఖని, ఆదిలాబాద్, కరీంనగర్ నుంచి వచ్చే ప్రైవేటు వాహనాలు కమలాపూర్? క్రాస్ వద్ద నుంచి రాంపూర్, గొల్లబుద్ధారం, బయ్యక్కపేట, నార్లాపూర్ మీదుగా మేడారం సమీపంలోని ఊరట్టం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల వరకు చేరుకోవాలి. వీరు తిరిగి అదే రూట్‌లో వెళ్లాల్సి ఉంటుంది. ఛత్తీస్‌గఢ్ మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కొత్తగూడెం, భద్రాచలం, చర్ల, ఖమ్మం నుంచి వచ్చే ప్రయాణికులు ఏటూరునాగారం, చిన్నబోయినపల్లి మీదుగా ఊరట్టం పార్కింగ్ స్థలాలకు అనుమతించనున్నారు. వీరు తిరిగి ఇదే రూట్‌లో వెళ్లాల్సి ఉంటుంది. ఇక వీఐపీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు మేడారం వచ్చేందుకు తాడ్వాయి రూట్?ను పోలీసులు ప్రత్యేకంగా కేటాయించారు. వీరు తిరిగి అదే దారిలో వచ్చి వెళ్లేలా ఏర్పాట్లు చేపట్టారు.

# మేడారంలో ఈసారి 600 హుండీలు

**వరంగల్:** మేడారం)సమ్మక్క సారలమ్మ జాతరలో ఈసారి 600 హుండీలను ఏర్పాటు చేస్తున్నారు. గత జాతరలో 470 హుండీలను ఏర్పాటు చేశారు. వనదేవతల గద్దెల ప్రాంగణం పెరగడంతో ఆ మేరకు హుండీల సంఖ్యను పెంచాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు. వీటికి పోలీసు శాఖ కూడా అనుమతి ఇచ్చింది. ఇది వరకు సమ్మక్క, సారలమ్మ జాతర గద్దెల ప్రాంగణం చిన్నదిగా ఉండేది. జాతర జరిగిన మూడు రోజులు భక్తులతో క్రిక్కిరిసి పోయేది. దీనితో హుండీలను ఏర్పాటు చేయడానికి చాలినంత స్థలం ఉండేది కాదు. ఈ సారి అలాంటి పరిస్థితి ఉండదు. రూ101 కోట్ల వ్యయంతో తల్లుల గెద్దలను ఆధునీకరించారు. గద్దెల ప్రాంగణాలను గతంలో కన్నా విస్తరించారు. శిలాస్థంభాలతో సుందరీకరించారు. ఈ దృష్ట్యా ఈ సారి హుండీలను 600 వరకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.క్యూఆర్‌కోడ్ ద్వారా..గత జాతర వరకు భక్తులు తమ కానుకల ను హుండీలో మాత్రమే వేసే అవకాశం ఉం దేది. ఈసారి డిజిటల్? పేమెంట్ల అవకాశం కల్పించారు. జాతర



ప్రాంగణంలో క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచారు. భక్తులు స్కాన్ చేసి తమ కానుకలను నగదు రూపంలో ఫోన్? ద్వారా చెల్లించవచ్చు. దీంతో సాంప్రదాయిక గిరిజన జాతర ఆధునికతను సంతరించుకున్నట్లయింది.తగ్గుతున్న బెల్లం కొనుగోళ్లుమేడారం జాతర అంటే బంగారం (బెల్లం). జాతర వచ్చిందంటే బెల్లం కొనుగోళ్లు జోరుగా సాగుతాయి. కోరిన కోర్కెలు నెరవేరితే నిలువెత్తు బంగారం ఇస్తామని మొక్కుకోవడం ఆనవాయితీ. తులాభారం వేసి నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్? మారింది. భక్తులు నిలువెత్తు బంగారం చెల్లిస్తామన్న మొక్కును చెల్లించుకుంటున్నా రు కానీ అదిపూర్తిగా బెల్లం రూపంలో కాదు. భక్తు లు ఇది వరకటిలా తమ బరువును బట్టి తూగే బెల్లాన్ని మొత్తంగా కొనడంలేదు. మొత్తం బరు వులో తూగే బెల్లంలో ఒకటింట మూడో వంతు బెల్లం కొని మిగతా మొత్తాన్ని ఆ విలువ మేర కు నగదు రూపంలో హుండీలో వేస్తున్నారు. దీని వల్ల బెల్లాన్ని గద్దెల వరకు మోసుకు వెళ్లే శ్రమ తగ్గడమే కాకుండా అంత బెల్లాన్ని పంచిపెట్టడంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలుగుతున్నాయి. మరికొందరు భక్తులు బెల్లం బదులు చెక్కెర కొనుగోలు చేస్తున్నారు.

# అమరావతి రైతులకు తుది విడత ప్లాట్ల కేటాయింపు



**అమరావతి, జనవరి 27:** ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకుజనవరి 29న మలివిడత ప్లాట్ల కేటాయింపు జరుగనుంది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు ఈ–లాటరీ విధానం ద్వారా ప్లాట్లు కేటాయించనున్నారు. నిబంధనల ప్రకారం.. పూర్తి పారదర్శకంగా ఈ–లాటరీ పద్ధతిలో ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. అయితే ముందుగా ఈ నెల 28న లాటరీ నిర్వహించాలని ప్రణాళిక ఉండగా.. దానిని 29వ తేదీకి వాయిదా వేశారు సీఆర్డీఏ అధికారులు.సీడ్ యాక్సెస్ రోడ్డు అమరావతి నగరానికి ముఖ్యమైన కనెక్టివిటీ ప్రాజెక్ట్. ఈ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇటీవల జనవరి 23న రైతులకు లాటరీ ద్వారా భూములు కేటాయించిన విషయం తెలిసిందే. గతంలో భూ సమీకరణ ఉన్న ప్రాంతాల్లో భూములు వచ్చిన రైతుల్లో కొందరు తమకు వేరే చోట భూములివ్వాలని కోరారు. దీంతో ఈ–లాటరీ ప్రక్రియను అనుసరించడంతో పలువురు రైతులు అభ్యంతరాలు తెలిపారు. అయితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్న సీఆర్డీఏ అధికారులు.. ఈనెల 29న మరోసారి పూర్తిస్థాయిలో ఈ–లాటరీ ద్వారా తుది విడతలో ప్లాట్లను కేటాయిస్తామని పేర్కొన్నారు.

# సీఐ కనకారావుకు ప్రశంసా పత్రం తీవ్ర విమర్శలు

**కృష్ణా జిల్లా, జనవరి 27:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా గన్నవరం సీఐ కనకారావుకు ప్రశంసాపత్రం ఇవ్వడంపై సర్వత్రా తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 2023 ఫిబ్రవరి 20న గన్నవరం టీడీపీ కార్యాలయంపై నాటి ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అనుచరులు దాడిచేసి ఫర్నిచర్? ధ్వంసం చేసి, కార్లకు నిప్పంటించి.. పార్టీ ఆఫీస్?ను పూర్తిగా దగ్ధం చేశారు. ఓవైపు వారు పార్టీ కార్యాలయాన్ని తగులబెడుతున్నా.. అప్పటి సీఐ కనకారావు, గన్నవరం పోలీసులు ఏమీ పట్టనట్టు వ్యవహరించడమే కాకుండా తమ పార్టీ నేతలపైనే కేసులు నమోదు చేశారని టీడీపీ నాయకులు మండిపడుతున్నారు. ఈ ఘటన అనంతరం టీడీపీ నేతలు జాతీయ రహదారిపై ధర్నా చేశారు. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య తోపులాట ఘర్షణకు దారి తీసింది. వైసీపీ నాయకులు రాళ్లు రువ్వడంతో సీఐ కనకారావు తలకు గాయమైంది. అయితే దాడికి కారణమైన



వైసీపీ నాయకులను వదిలేసి.. టీడీపీ నేతలపై కేసు నమోదు చేశారు కనకారావు. మరోవైపు పార్టీ కార్యాలయం దగ్ధమైన విషయం తెలుసుకుని హైదరాబాద్ నుంచి గన్నవరం వచ్చిన నాటి మాజీ సీఎం చంద్రబాబును పోలీసులు అడ్డుకున్నారు.జిల్లా ఎస్పీ జాషువా ఎయిర్‌పోర్ట్ ముందు భారీ వాహనాలను అడ్డుపెట్టి మరీ చంద్రబాబును గన్నవరం రాకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలో.. గతంలో వైసీపీ నేతలు దాడికి పాల్పడుతుంటే పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా.. టీడీపీ నేతలపైనే కేసు నమోదు చేసిన సీఐ కనకారావుకు గణతంత్ర దినోత్సవం నాడు ప్రశంసాపత్రం ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై సోషల్ మీడియాలోనూ తీవ్ర చర్చ జరుగుతోంది.

# అది టీడీపీ రక్తంలోనే లేదు అంతా చంద్రబాబు సైనికులమే

**అమరావతి, జనవరి 27:** టీడీపీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, పార్టీలో యువతకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ) పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతుల కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. అన్ని పదవుల్లో సామాజిక న్యాయం చేయాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. మహిళలను గౌరవించాలని, 33 శాతం పదవులు వారికి కేటాయించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోం దన్నారు మంత్రి. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ అంటే కమిట్మెంట్ ఉన్నవారికే కమిటీల్లో బాధ్యతలు అప్పగించామని, 83 శాతం మంది కొత్తవారికి పార్లమెంటరీ కమిటీల్లో చోటు కల్పించామని మంత్రి వెల్లడించారు. పార్టీనే అందరికీ అధినాయకత్వం అని పేర్కొన్న లోకేష్.. సేనాధిపతి చంద్రబాబుకి తామందరం సైనికులమని చెప్పుకొచ్చారు.ఉదయాన్నే ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న లోకేశ్.. పార్లమెంటరీ కమిటీ సభ్యులను



స్వయంగా ఆహ్వానించారు. ప్రతి సభ్యుడితో దాదాపు రెండు గంటల పాటు ఓపికగా ఫొటోలు దిగారు. ఆ తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు తదితర ప్రముఖ నేతలు పాల్గొన్నారు. మధ్యాహ్నం సచివాలయ కార్యక్రమాలను రద్దు చేసుకుని సీఎం చంద్రబాబు నాయుడు( పార్టీ కార్యాలయానికి చేరుకోనున్నారు. పార్టీ లక్ష్యాలు, నాయకత్వ లక్షణాలు, తాజా రాజకీయ పరిణామాలపై సీనియర్ నేతలు క్లాసులు నిర్వహించనున్నారు. సాయంత్రం వరకు పార్టీ సీనియర్ నేతలు పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. ముగింపు సమావేశంలో కమిటీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు. మడమ తిప్పటం, మాట మార్చటం తెలుగుదేశం రక్తంలోనే లేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు తీసుకురావాలని, గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి చేరేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత అవసరమని చెప్పుకొచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి లోకేశ్ వివరించారు.

# శ్రీశైలం టోల్‌గేట్ వద్ద భారీగా నగదు పట్టివేత



**నంద్యాల, జనవరి 27:** శ్రీశైలం టోల్‌గేట్ వద్ద భారీగా నగదు పట్టుబడటం కల కలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించిన వాహనాల తనిఖీ ల్లో మహారాష్ట్రకు చెందిన ఓ వాహనంలో రూ.30 లక్షల నగదును గుర్తించారు అధికారులు. టోల్‌గేట్ వద్ద జరిగిన సోదాల్లో ఈ వాహనాన్ని ఆపి సెక్యూరిటీ సిబ్బంది వివరాలు ఆరా తీయగా.. కారు సీట్ కింద ఉన్న బ్యాగులో భారీ మొత్తంలో నోట్ల కట్టలు లభించాయి. నగదుపై కారులోని వ్యక్తులు పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఆ నగదుకు సంబంధించి సరైన పత్రాలనూ చూపలేకపోయారు.కారును, నగదును స్వాధీనం చేసుకున్న శ్రీశైలం పోలీసులు.. విచారణ చేపట్టారు. ఈ డబ్బును ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు ఎందు కోసం తీసుకొచ్చారనే అనే దానిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. తనిఖీలలో బయటపడిన నగదు వివరాలను ఆదాయపు పన్ను శాఖకు(ఇన్‌కమ్ టాక్స్) పంపారు అక్కడి అధికారులు.

# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన అకీరా నందన్

**ఢిల్లీ, జనవరి 27:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఏఐ మార్ఫింగ్ డీప్ ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్‌లో పేర్కొన్నాడు అకీరా. ఏఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.ఏఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమాపై హైకోర్టు నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్? ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం,




వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వక్రీకరించిన కంటెంట్‌ను రూపొందించడం అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది.ఈ వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ , ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్ తరఫున ఆదిత్యా గుప్తా, మెటా తరఫున వరుణ్ పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.

# తిరుమలలో భక్తుల రద్దీ



**తిరుమల :**తిరుమల కొండపై భక్తుల సందడి మళ్ళీ పెరిగింది. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలోని 31 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి దర్శనం కలగడానికి సుమారు 12 గంటల సమయం పడుతోంది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్?లో వేచి ఉన్న భక్తులకు టీటీడీ సిబ్బంది నిరంతరాయంగా పాలు, తాగునీరు మరియు ఆహారాన్ని అందిస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న కారణంగా భక్తులు ఓపికతో వేచి ఉండాలని అధికారులు కోరుతున్నారు. క్యూ లైన్లలో ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగుతోంది.నిన్నటి భక్తుల వివరాలు మరియు హుండీ ఆదాయంమంగళవారం నాటి గణాంకాలను పరిశీలిస్తే, మొత్తం 75,791 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. భక్తులు తమ మొక్కులను చెల్లించుకోవడంలో భాగంగా 22,141 మంది తలనీలాలు సమర్పించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా కల్యాణకట్టలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.ఇక భక్తులు స్వామివారికి సమర్పించిన కానుకల ద్వారా నిన్న ఒక్కరోజే హుండీ ఆదాయం భారీగా సమకూరింది. నిన్న శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.77 కోట్లు వచ్చినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. రాబోయే రోజుల్లో సెలవుల నేపథ్యంలో ఈ రద్దీ ఇంకా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# ఏపీ ప్రయోజనాలను అఖిలపక్ష సమావేశంలో లేవనెత్తిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

**న్యూఢిల్లీ, జనవరి 27:** ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీ ప్రయోజనాలతో పాటు దేశవ్యాప్త సమస్యలను లేవనెత్తినట్లు ఎంపీ తెలిపారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భేటీలో ప్రధానంగా 16 ఏళ్లలోపు యువతకు సోషల్ మీడియా అందుబాటులో లేకుండా నిషేధించాలనే అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. పొగాకుపై సెస్ స్థానంలో జీఎస్టీ ప్రవేశపెట్టడం వల్ల చాలా గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు.పొగాకు వాణిజ్యం స్తంభించిపో యిందని.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని తెలిపారు. ఈ అంశంపై చర్చ జరిగి సమస్య పరిష్కారం జరగాలని కోరానన్నారు. ఛార్జ్‌షీట్ నమోదైనా చాలా మంది క్రియాశీలక రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటున్నారని, ఈ అంశంపైనా పార్లమెంటులో చర్చ అవసరమని లేవనెత్తినట్టు ఎంపీ చెప్పారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరామన్నారు ఎంపీ. పూర్వోదయ పథకం కింద



ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలను చేర్చినట్లే ఆంధ్ర ప్రదేశ్‌కూ ఈ పథకం వర్తింపజేయాలని.. దీనిపై చర్చ జరగాలని కోరినట్లు తెలిపారు. గతంలో జల్ జీవన్ మిషన్ కింద ఏపీకి 26 వేల కోట్లు మంజూరైనా.. రాష్ట్ర వాటా కింద నిధులు సమకూర్చాల్సి వస్తుందని, కేవలం రూ.2 వేల కోట్ల కేంద్ర నిధులు మాత్రమే వినియోగించుకున్నారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చగలిగితే రాష్ట్రం వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉందని, ఈ అంశంపై చర్చ జరగాలని ప్రతిపాదించామని లావు శ్రీకృష్ణదేరాయలు పేర్కొన్నారు.కాగా.. ఢిల్లీలో కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. రానున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో అఖిలపక్ష భేటీ నిర్వహించింది కేంద్రం. ఈ సమావేశానికి వివిధ పార్టీల లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లు హాజరయ్యారు. టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవ రాయలు, వైసీపీ నుంచి మిథున్ రెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, బీఆర్ఎస్ నుంచి కేఆర్.సురేశ్ రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

# చిక్కినట్టే చిక్కి.. తప్పించుకున్న పులి



**కొయ్యలగూడెం, జనవరి 27 :** ఏలూరు జిల్లా ఏజెన్సీవాసులను ఇంకా పులి భయం వీడలేదు. ఆదివారం కొయ్యలగూడెం మండలం డిప్పకాయలపాడులోని ఒక రైతుకు చెందిన మొక్కజొన్న తోటలో పులి తిష్ట వేసిన విషయం విదితమే. దాని కదలికలను పరిశీలించేందుకు అటవీ అధికారులు తోట చుట్టూ ట్రాప్? కెమెరాలను అమర్చారు. దాన్ని బంధించేందుకు నలువైపులా బోన్లు సిద్ధం చేశారు. దీంతో పులి దాదాపు చిక్కినట్టేనని అంతా భావించారు. అయితే సోమవారం సాయంత్రం వరకు మొక్కజొన్న తోటలోనే ఉన్న పులి ఆపై బిల్లిమిల్లి, మర్రిగూడెం గ్రామాల వైపునకు వెళ్లినట్టు అడుగు జాడలను బట్టి సోమవారం ఉదయం గుర్తించారు. ఆ ప్రాంతంలోని రైతులంతా తమ పశువులను ఇళ్లకు తరలించడంతో.. సోమవారం రాత్రి వరకు పులి నుంచి ఎక్కడా ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. డ్రోన్? కెమెరాలతో దాని ఆచూకీ కనిపెట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# కడప పవన్ కళ్యాణ్ అన్నా నువ్వే న్యాయం చేయాలి

**కడప:** కొంతమంది వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో తమ ఇంటిని కూల్చివేశారని.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తమను ఆదుకోవాలంటూ కడపలో ఓ కుటుంబం రోడ్డెక్కింది. తమ సమస్యపై పవన్ కళ్యాణ్ స్పందించి.. న్యాయం చేసే వరకూ రోడ్డుపైనే ఉంటామంటూ చిన్నారులతో సహా రోడ్డుపై బైఠాయించింది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. బాధితులు చెప్తున్న వివరాల మేరకు.. కడపలోని ఎర్రముక్కపల్లిలోని ఓ ఇంటిని కొంతమంది వ్యక్తులు సోమవారం అర్ధరాత్రి జేసీబీలతో నేలమట్టం చేశారు. రాత్రి వేళ 11 గంటల సమయంలో వందమంది వరకూ.. రెండు జేసీబీలతో ఓ ఇంటిపైకి వచ్చారు. ఇంట్లో ఉన్న మహిళలు, చిన్నారులు, వృద్ధులను బలవంతంగా ఇంట్లో నుంచి బయటకు లాగేసి ఇంటిని కూల్చివేశారు.కూతురి కష్టం.. తండ్రికి గుండెకు భారం.. ప్రేమ వివాహం మిగిల్చిన తీరని విషాదం.అయితే ఈ ఘటన వెనుక ఎమ్మెల్యే మనుషులు ఉన్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. శ్యామ్ సుందర్ రెడ్డి, ద్వారకనాథరెడ్డి, లక్ష్మారెడ్డి అనే ముగ్గురి హస్తం దీని వెనుక ఉందంటున్నారు. ముసలివాళ్లు, చిన్నారులు ఉన్నారని కూడా పట్టించుకోకుండా తమను బలవంతంగా బయటకు లాగి ఇల్లు కూల్చేశారంటూ..ఆ ఇంటి వద్ద రోడ్డుపైనే బాధితులు ఆందోళనకకు దిగారు. దళితులమైన తమపై దౌర్జన్యంగా దాడి




చేశారని.. దీని వెనుక ఎమ్మెల్యే మాధవి రెడ్డి బంధువులు ఉన్నారని బాధితులు ఆరోపించారు. 12 సెంట్లు ఉన్న ఈ విలువైన స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.మాకు నష్టమైనా సరే, అతన్ని మాత్రం అభినందించాల్సిందే.. సీఐపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రశంసల వర్షం..అర్ధరాత్రి 100 మంది వచ్చి ఇంటిని కూల్చేశారు.. పవన్ అన్నా నువ్వే దిక్కుఈ ప్రాంతంలో సెంటు 50 లక్షల వరకూ ఉంటుందని.. న్యాయపరంగా ఎదుర్కోలేక ఇలా బలవంతంగా తమ ఇంటిని కూల్చేశారంటూ బాధితులు ఆరోపించారు. నిద్రపోతున్న సమయంలో వచ్చి ఇంటిని కూల్చివేశారని.. తన మెడలోని మంగళసూత్రాన్ని సైతం లాక్కున్నారంటూ బాధిత మహిళ వాపోయారు. తమకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణే దిక్కంటూ.. ఆయనే న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించారు.పవన్ కళ్యాణ్ అన్నా.. ఒక్కసారి మాతో మాట్లాడన్నా.. మాకు న్యాయం చేయన్నా.. అంటూ చిన్న పిల్లలతో కలసి రోడ్డుపైనే బైఠాయించారు. వందేళ్లుగా తాము ఇక్కడే ఉంటున్నామని.. తమ ఇంటిని తమకు అప్పగించేవరకూ లేచేది లేదంటూ రోడ్డుపై బైఠాయించారు. మరోవైపు ఈ గొడవకు సంబంధించి ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

# కోహ్లీ రికార్డుకు దరిదాపుల్లో ఎవరూ లేరు




ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా టీ20 ప్రపంచకప్ 2026 సందడి మొదలుకానుంది. డిఫెండింగ్ ఛాంపియన్?గా బరిలోకి దిగుతున్న టీమిండియా.. తన సొంత గడ్డపై మూడోసారి ట్రోఫీని గెలిచి చరిత్ర సృష్టించాలని పట్టుదలగా ఉంది. క్రికెట్ టోర్నీ ఏదైనా సరే, మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే ఆటగాళ్లకు ఇచ్చే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు ప్రత్యేక గౌరవం ఉంటుంది. ఇప్పటి వరకు జరిగిన 9 పొట్టి ప్రపంచకప్ టోర్నీల చరిత్రలో అత్యధిక సార్లు ఈ ఘనత సాధించిన ఆటగాళ్ల జాబితాలో మన కింగ్ కోహ్లీ అందరికంటే ముందున్నాడు.నెంబర్ వన్ స్థానంలో విరాట్ కోహ్లీటీ20 ప్రపంచకప్ చరిత్రలో అత్యధికంగా 8 సార్లు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులను గెలుచుకుని విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో నిలిచాడు. 2012 నుంచి 2024 వరకు మొత్తం 7 ప్రపంచకప్?లలో పాల్గొన్న కోహ్లీ, 35 మ్యాచ్?ల్లోనే ఈ అద్భుతమైన ఘనతను సాధించాడు. క్లిష్ట పరిస్థితుల్లో జట్టును ఆదుకోవడంలో కోహ్లీకి సాటిరెవరూ లేరని ఈ గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పాకిస్థాన్?తో జరిగిన మ్యాచ్ల్లో కోహ్లీ ప్రదర్శన మరచిపోలేము.రెండో స్థానంలో నలుగురు దిగ్గజాలుజాబితాలో రెండో స్థానం కోసం నలుగురు ఆటగాళ్ల మధ్య గట్టి పోటీ ఉంది. వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్, శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్ధనే, ఆస్ట్రేలియా ఆల్?రౌండర్ షేన్ వాట్సన్, స్పిన్నర్ ఆడమ్ జంపా తలో 5 సార్లు ఈ అవార్డును అందుకున్నారు. ఇందులో ఆడమ్ జంపా కేవలం 21 మ్యాచ్ల్లోనే 5 సార్లు అవార్డు గెలుచుకోవడం విశేషం. జయవర్ధనే 31 మ్యాచ్ల్లో, గేల్ 33 మ్యాచ్ల్లో, వాట్సన్ 24 మ్యాచ్?ల్లో ఈ ఫీట్ సాధించారు.మూడు, నాలుగో స్థానాల్లో ఎవరంటే?మూడో స్థానంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్, శ్రీలంక మాజీ ఓపెనర్ తిలకరత్నే దిల్షాన్, పాక్ స్టార్ షాహిద్ అఫ్రిది, బంగ్లాదేశ్ ఆల్?రౌండర్ షకీబ్ అల్ హసన్ ఉన్నారు. వీరు నలుగురు తలో 4 సార్లు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్లుగా నిలిచారు. ఇక నాలుగో స్థానంలో రవిచంద్రన్ అశ్విన్ (భారత్), జోస్ బట్లర్ (ఇంగ్లాండ్), సనత్ జయసూర్య (శ్రీలంక), కెవిన్ పీటర్సన్ (ఇంగ్లాండ్) వంటి ఆరుగురు ఆటగాళ్లు 3 సార్లు చొప్పున ఈ అవార్డును సొంతం చేసుకున్నారు.ఈ గణాంకాలను పరిశీలిస్తే శ్రీలంక ఆటగాళ్లు టీ20 ప్రపంచకప్?లో అత్యంత ప్రభావం చూపినట్లు అర్థమవుతోంది. అయితే, రాబోయే 2026 ప్రపంచకప్?లో ఈ జాబితాలో మరిన్ని మార్పులు వచ్చే అవకాశం ఉంది. సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా వంటి ప్రస్తుత తరం ఆటగాళ్లు కోహ్లీ రికార్డు దిశగా అడుగులు వేస్తారేమో చూడాలి.

# ఐసీసీ వర్సెస్ బంగ్లాదేశ్ 100 మందికి పైగా జర్నలిస్టులపై వేటు




టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి ముందే ఐసీసీ చుట్టూ వివాదాల ముసురు అలుముకుంది. ఇప్పటికే బంగ్లాదేశ్ జట్టును టోర్నీ నుంచి తప్పించి స్కాట్లాండ్?కు అవకాశం ఇవ్వడంపై పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతుండగా, ఇప్పుడు ఐసీసీ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఏకంగా 100 మందికి పైగా బంగ్లాదేశ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ (గుర్తింపు కార్డుల) దరఖాస్తులను తిరస్కరించడం ఇప్పుడు క్రీడాలకల్లోలంలో కొత్త చిచ్చు రేపింది. బంగ్లాదేశ్ మీడియాను టోర్నీకి దూరం పెట్టడం వెనుక ఐసీసీ కుట్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.130 నుంచి 150 దరఖాస్తులు రిజెక్ట్బంగ్లాదేశ్కు చెందిన ప్రముఖ పత్రిక ది డైలీ స్టార్ కథనం ప్రకారం.. టీ20 వరల్డ్ కప్ 2026 కవరేజీ కోసం దరఖాస్తు చేసుకున్న దాదాపు 150 మంది బంగ్లాదేశ్ జర్నలిస్టులకు ఐసీసీ నిరాశే మిగిల్చింది. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మీడియా కమిటీ చైర్మన్ అమ్జాద్ హుస్సేన్ ఈ విషయాన్ని ధృవీకరించారు. తమ దేశం నుంచి ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు అప్లై చేసినా, ఏ ఒక్కరికీ ఐసీసీ నుంచి అనుమతి లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అసలు కారణం చెప్పకుండానే సామూహికంగా దరఖాస్తులను తిరస్కరించడం వెనుక ఏదో బలమైన కారణం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ముందు అప్రూవల్.. ఆ తర్వాత క్యాన్సల్ఈ వివాదంలో మరో విస్తుపోయే విషయం ఏమిటంటే.. కొందరు ఫోటో జర్నలిస్టులకు మొదట ఐసీసీ అనుమతి ఇచ్చింది. మీర్ ఫరీద్ అనే జర్నలిస్ట్ తెలిపిన వివరాల ప్రకారం.. జనవరి 20న ఐసీసీ మీడియా విభాగం నుంచి అతనికి అప్రూవల్ ఈమెయిల్ తో పాటు వీసా సపోర్ట్ లెటర్ కూడా వచ్చింది. కానీ కొన్ని రోజులకే మరో ఈమెయిల్ పంపి, ఎలాంటి వివరణ ఇవ్వకుండానే అతని అక్రిడిటేషన్?ను రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఇలాంటి వింత ధోరణి గతంలో ఎప్పుడూ చూడలేదని బంగ్లాదేశ్ జర్నలిజం వర్గాలు మండిపడుతున్నాయి.సీనియర్ల నిరసనదాదాపు మూడు దశాబ్దాలుగా క్రికెట్ కవర్ చేస్తున్న సీనియర్ జర్నలిస్టులు సైతం ఐసీసీ తీరుపై ధ్వజమెత్తుతున్నారు. 1996 వరల్డ్ కప్ నుంచి రిపోర్టింగ్ చేస్తున్న అరిఫుర్ రెహమాన్ బాబు వంటి వారికి కూడా ఈసారి మొండిచేయి ఎదురైంది. సాధారణంగా టోర్నీలో ఒక దేశం ఆడినా ఆడకపోయినా, ఐసీసీ సభ్య దేశాల జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇస్తారు. కానీ బంగ్లాదేశ్ విషయంలో ఐసీసీ కక్షపూరితంగా వ్యవహరిస్తోందని బంగ్లాదేశ్ స్పోర్ట్స్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆరోపిస్తోంది. ఈ విషయంలో జర్నలిస్టుల సంఘాలన్నీ ఏకమై ఐసీసీకి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నాయి.ఐసీసీ మౌనం -- పెరుగుతున్న ఆందోళన బంగ్లాదేశ్ జట్టును తొలగించినప్పటి నుంచి ఐసీసీ, బీసీబీ మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇప్పుడు మీడియాపై కూడా ఆంక్షలు విధించడంతో ఈ వివాదం ముదిరి పాకాన పడింది. అయితే, ఈ ఆరోపణలపై ఐసీసీ మీడియా విభాగం ఇప్పటివరకు నోరు మెదపలేదు. టోర్నీకి సమయం దగ్గర పడుతున్న వేళ, ఈ జర్నలిస్టుల సమస్య పరిష్కారం కాకపోతే వరల్డ్ కప్ ప్రతిష్టకు భంగం కలిగే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

# క్రికెట్ కోసం నా ప్రతి రక్తపు బొట్టును ధారపోశా ఇక సెలవు తీసుకుంటున్నా..



ఆస్ట్రేలియా పేసర్ కేన్ రిచర్డ్సన్ ప్రొఫెషనల్ క్రికెట్కు వీడ్కోలు పలికాడు. 34 ఏళ్లున్న అతడు మంగళవారం తన సుదీర్ఘ కెరీర్ను ముగిస్తున్నట్టు వెల్లడించాడు. అంతర్జాతీయ క్రికెట్లో ఒకప్పుడు ఆసీస్ పేస్ దళంలో కీలకమైన రిచర్డ్సన్.. బిగ్బాష్ లీగ్దీఅస్త్ర ధ్రుంష్ట్ర ామ్రుస్త్రబవ)లో మరింత పాపులర్ అయ్యాడు. ఈ లీగ్లో దాదాపు అన్ని ఎడిషన్లు ఆడిన రిచర్డ్సన్ 2025-26 సీజన్ ముగియగానే ఆటకు అల్విదా చెప్పాడు. క్రికెట్ కోసం నా ప్రతి రక్తపు బొట్టును ధారపోశాను అని పేర్కొన్నాడు రిచర్డ్సన్.'క్రికెట్?లో 2009లో అరంగేట్రం చేసినప్పటి నుంచి ఇప్పటివరకూ ఆటకోసం చెమటోడ్చాను. నా దేశానికి ప్రాతినిధ్యం వహించినందుకు, ప్రపంచవ్యాప్తంగా ఫ్రాంచైజీ క్రికెట్?లో ఆడినందుకు అదృష్టంగా భావిస్తున్నాను. నాకు వచ్చిన అవకాశాలను నేను తేలికగా తీసుకోలేదు. చిన్నపిల్లాడిగా ఉన్నప్పటి నుంచి క్రికెటర్ అవ్వాలనేది నా కల. ఆ కలను సాకారం చేసుకున్నందుకు చాలా సంతోషంగా క్రికెట్లో అరంగేట్రం చేశాడు. నిలకడగా రాణించి జాతీయ సెలెక్టర్ల దృష్టిలో పడిన అతడు.. 2013లో శ్రీలంకపై వన్డేల్లో ఎంట్రీ ఇచ్చాడు. ఆస్ట్రేలియా జెర్సీతో కంటే బిగబాష్ లీగ్లోనే ఈ పేస్ గన్సత్తా చాటాడు. అడిలైడ్ స్ట్రయికర్స్ జట్టు ప్రధాన అస్త్రాల్లో ఒకడిగా ఎదిగిన రిచర్డ్సన్ ఆరు సీజన్లు ఆడాడు. 2017-18లో మెల్బోర్న్ రెనెగ్రేడ్స్కు మారిన ఈ స్పీడ్స్టర్.. ఎనిమిదేళ్లు ఆ జట్టుతో కొనసాగాడు.

# చిన్న వ్యాపారులకు పెద్ద ఆఫర్ ఇస్తున్న అమెజాన్




మీరు సొంతంగా వస్తువులను ఉత్పత్తి చేసుకుని స్థానికంగా ఉన్న వినియోగదారులకు మీ ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతున్నారా? లేదా సొంతంగా ఈ--కామర్స్ విధానంలో వస్తువులు, సేవలను కొనుగోలు చేయటం అమ్మకాలు జరపటం వంటి కార్యకలాపాలు చేస్తుంటారా ఇలాంటి వారి కోసం అమెజాన్ ఒక పెద్ద ఆఫర్ తో ముందుు వచ్చింది. ఈ కామర్స్ బిసినెస్ లోని ఇండిపెండెంట్ విక్రేతలకు సరికొత్త అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎలాంటి కోడింగ్ పరిజ్ఞానం లేక పోయినా సొంతంగా ఎవరికి వారు స్వంత వెబ్?సైట్లు ఉచితంగా తయారు చేసుకునే విలు కల్పించింది.ఇందుకోసం 'స్మార్ట్బిజ్' అనే టూల్ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దీని ద్వారా వస్తు, సేవల విక్రేతలు తమ తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించేందుకు ప్రత్యేక వెబ్సైట్ను రూపొందించుకోవచ్చు. కరోనా తరువాత చాలా మంది ఇంటి నుంచి పని చేయటం ప్రారంభించారు. చేతి వృత్తి కళాకారులు పలు రకాల వస్తువులను తయారు చేస్తున్నారు. పెయింటింగ్స్ నుంచి ఆహారపదార్థాల వరకు చాలా మంది స్థానిక బ్రాండ్స్తో పరిమితమైన ప్రాంతానికే తమ తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు.ఇపుడు ఇలాంటి వారు తమ పరిధిని విస్తరించటానికి ముఖ్యంగా స్టార్ట్ అప్?తో ముందుకు వచ్చే వారికి మేలు జరిగే అవకాసం ఉందని మేకేట్ వర్గాలు భావిస్తున్నాయి. ఏం ఎస్ ఏం ఈ లతో పాటు చిన్న చిన్న వ్యాపారులు డైరెక్ట్--టు--కస్టమర్ మోడల్లోకి ప్రవేశించే అవకాశం కలుగుతుంది. ఇది మంచి వెసులు బాటుగా ఉంటుంది. వెబసైట్ల హోస్టింగ్, పేమెంట్లు , వస్తువుల ఆర్డర్స్ నిర్వహణతో పాటు కీలకమైన లాజిస్టిక్ సపోర్ట్ దొరుకుతుంది

# అసలు కేంద్ర బడ్జెట్ను ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే!




బడ్జెట్ అనగానే చాలామంది లెక్కల చిక్కులే అనుకుంటారు. కానీ ఈ మూడక్షరాల వెనుక చాలా శ్రమ దాగివుంటుంది. ఎంతో కసరత్తు..లెక్కకు మించి భేటీలు. ఎంతో రహస్యం.. అబ్బో చాలా తతంగమే ఉంటుంది. మరీ ఇంత బడ్జెట్ను కేంద్ర ప్రభుత్వం ఎలా తయారు చేస్తుంది. ఎలా లెక్కలేస్తారు.. ఏ వర్గానికి ఎంత డ్జెట్ కేటాయిస్తారని చాలా మందికి వచ్చే అనుమానం. ఆ అనుమానమేంటో తేల్చేద్దాం..!సెప్టెంబర్ నెలలో.రానున్న ఆర్థిక సంవత్సరంలో ఏయే రంగానికి ఎంత ఖర్చు పెట్టాలన్న కసరత్తు ప్రారంభమవుతుంది. దేశంలో మొత్తం జనాభా తమ తిండి కోసం ఏడాదికి ఎంత ఖర్చు చేస్తున్నారో దాదాపు అంత మొత్తాన్ని ప్రభుత్వం బడ్జెట్?కు కేటాయిస్తుంది.అక్టోబర్లో.తమకు కావాల్సిన నిధులపై వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు ఆర్థికశాఖతో చర్చలు జ?రుగుతాయి. ఏ శాఖలో ఏ రంగానికి ఎంత నిధులు కేటాయించాలనే దానిపై తీవ్రంగా క?స?ర?త్తు చేస్తున్నారు.ముసాయిదా బడ్జెట్ కాపీలను అధికారులు ఆర్థికమంత్రికి నివేదిస్తారు. ఈ ముసాయిదా పత్రాలన్నీ నీలం రంగులో ఉంటాయి.జనవరి.పారిశ్రామిక,బ్యాంకింగ్ రంగాలకు చెందిన వివిధ సంఘాల ప్రతినిధులు ఆర్థికమంత్రిని కలసి తమ సమస్యలను సలహాలను, సూచనలను అందజేస్తారు. ఈ సందర్భంగా ఆర్థికమంత్రి అందరి వాదనలు వింటారుగానీ ఎవరికీ నిర్దిష్టమైన హామీ ఇవ్వరు. ఎలాంటి సమస్యలు ఉన్నాయో వివస్తారు.ఫోన్ ట్యాపింగ్బడ్జెట్ ప్రతిపాదనలు ఏమాత్రం బయటకు లీక్ కాకుండా చూసే బాధ్యతను ఇంటెలిజెన్స్ విభాగం చూసుకుంటుంది. ఇందుకు కొందరు ఉన్నతాధికారుల ఫోన్లను సైతం ట్యాం చేస్తుంటుంది. బడ్జెట్ ప్రతిపానలపై గట్టి నిఘా ఉంటుంది.ముద్రణ ప్రక్రియ:బడ్జెట్కు సంబంధించిన అన్ని వివరాలను అత్యంత రహస్యంగా ఉంచేందుకు జనవరి నుంచి ఆర్థికమంత్రిత్వ శాఖ కార్యాలయాల్లోకి జర్నలిస్టుల ప్రవేశాన్ని నిషేధిస్తారు. ప?క?డ్బంధీ నిఘా ఉంటుంది.సీసీటీవీల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా.ఆర్థిక శాఖ కార్యాలయానికి వచ్చే సందర్శకులపై సీసీటీవీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా ఉంటుంది. ఈ కెమెరాల పరిధిని దాటి వారు కనీసం కుర్చీలపై కూర్చోవడానికి కూడా అనుమతి ఉండదు.ఎవరితో సంబంధం లేకుండా..

బడ్జెట్? పత్రాలను తయారు చేసే 'ప్రింటింగ్ ప్రెస్' సిబ్బందికి ఎవరితో సంబంధం లేకుండా నిఘా ఉంటుంది. అయితే ఈ బడ్జెట్ పత్రాల ప్రింటింగ్ అనేది కోవిడ్కు ముందు జరిగేది. తర్వాత ఎలాంటి ప్రింటింగ్? లేకుండా డిజిటలగానే ఉంచుత్నారు. అవసరమైన కాపీలను మాత్రమే ముద్రిస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ ప్రింటింగ్లోగానీ, బడ్జెట్?లో తయారీలో నిమగ్నమైన ఉన్నవారికి గానీ ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. అక్కడున్న సిబ్బందికి అందించే తిండిపై అత్యంత జాగ్రత్త తీసుకుంటారు. ఏ ఆహారాన్ని అయినా పరీక్షించిన తర్వాతే వారికి ఇస్తారు. అయితే బడ్జెట్ ప్రతులను అధికారి వెబ్సైట్లో అందుబాటులో ఉంచుతున్నారు. దీనిని ఎవరైనా చదువుకోవచ్చు. అది కూడా బడ్జెట్? ప్రవేశపెట్టిన తర్వాత ఆన్లైనలో అందుబాటులో ఉంటాయి.నీడలా వెన్నంటే.బడ్జెట్ తయారీలో గానీ, ప్రింటింగ్లో విభాగంలో గానీ పనిచేసే సిబ్బంది ఎవరైనా అత్యవసరంగా బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తే.. సదరు వ్యక్తి వెంట ఓ ఇంటెలిజెన్స్ అధికారి, ఓ పోలీసు ఉంటారు. వారు అనుక్షణం ఆయనను నీడలా అనుసరిస్తారు. అత్యవసరం అయితే త?ప్పా బ?యటకు ఎవ్వరిని పంపించరు. సిబ్బందిపై ఇంటెలిజెన్స్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచుతారు.బడ్జెట ప్రవేశపెట్టే రోజుడ్జెట్ ప్రవేశపెట్టే రోజు ఉదయం 11 గంటలకు ఆర్థికమంత్రి పార్లమెంటుకు బడ్జెట్ను సమర్పిస్తారు. సభలో ప్రవేశపెట్టేముందు రాష్ట్రపతి, ప్రధానమంత్రికి బడ్జెట్ గురించి పూర్తిగా వివరిస్తారు.1950లో బడ్జెట్? లీక్ కావ?డంతో..

# దేశ వ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలకు అంతరాయం




ఐదు రోజుల పని వారాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 27న దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ () నిర్ణయించినందున దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల బ్యాంకింగ్ కార్యకలాపాలు మంగళవారం అంతరాయం కలిగించే అవకాశం ఉంది.జనవరి 23న చీఫ్ లేబర్ కమిషనర్?తో జరిగిన రాజీ సమావేశం సానుకూల ఫలితాన్ని ఇవ్వకపోవడంతో బ్యాంకు అధికారులు మరియు ఉద్యోగులకు ప్రాతినిధ్యం వహించే తొమ్మిది యూనియన్ల సమాఖ్య అయిన ఖభీదీఖ సమ్మెకు పిలుపునిచ్చింది.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (), బ్యాంక్ ఆఫ్ బరోడా వంటి ప్రభుత్వ రంగ బ్యాంకుల (గూదీ) శాఖలలో నగదు డిపాజిట్లు, ఉపసంహరణలు, చెక్కుల క్లియరెన్స్?లు, పరిపాలనా పనులు వంటి సేవలు దెబ్బతింటాయని భావిస్తున్నారు.అయితే హెచ్డిఎఫ్సి బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి ప్రధాన ప్రైవేట్ రంగ రుణదాతల ఉద్యోగులు సమ్మె చేయనున్న యూనియన్లలో భాగం కాకపోవడంతో వాటి కార్యకలాపాలు పెద్దగా ప్రభావితం కాకపోవచ్చు. ఖూ×, ఇంటర్నెట్ బ్యాంకింగ్?తో సహా డిజిటల్ బ్యాంకింగ్ సేవలు కొనసాగుతాయి. అయితే లాజిస్టికల్ జాప్యాల కారణంగా ూవీ నగదు లభ్యత స్థానిక సమస్యలను ఎదుర్కొంటుంది.జనవరి 25, జనవరి 26 తేదీలలో బ్యాంకులు మూసి ఉండటం, ఈ రెండు కూడా సెలవు దినాలు కావడంతో మంగళవారం జరిగే సమ్మె వరుసగా మూడు రోజుల పాటు బ్రాంచ్ స్థాయి బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలిగించే అవకాశం ఉంది. అయితే రాజీ ప్రక్రియల సమయంలో వివరణాత్మక చర్చలు జరిగినప్పటికీ, తమ డిమాండ్?పై ఎటువంటి హామీ లేదని, అందువల్ల తాము సమ్మెను కొనసాగించవలసి వచ్చిందని భాగమైన ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ () ప్రధాన కార్యదర్శి వెంకటాచలం పీటీఐకి తెలిపారు.2024 మార్చిలో వేతన సవరణ పరిష్కారం సందర్భంగా ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, మధ్య అన్ని శనివారాలను సెలవు దినాలుగా ప్రకటించాలనే నిర్ణయం జరిగిందని ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ () జనరల్ సెక్రటరీ రూపమ్ రాయ్ అన్నారు. ప్రభుత్వం తమ నిజమైన డిమాండ్?కు స్పందించకపోవడం దురదృష్టకరం. సోమవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజూ 40 నిమిషాలు అదనంగా పని చేయడానికి తాము అంగీకరించినందున పని గంటలలో ఎటువంటి నష్టం ఉండదు అని ఆయన అన్నారు.

# రజినీకాంత్, కమల్‌హాసన్ కోరికతో స్టార్ డైరెక్టర్ షాక్





ఈ ప్రాజెక్ట్ ప్రకటన వచ్చినప్పటి నుండి దర్శకుడు ఎవరనే దానిపై పెద్ద చర్చ నడిచింది. మొదట లోకేష్ కనగరాజ్ పేరు వినిపించింది, ఆ తర్వాత సుందర్ సి వచ్చారు, కానీ ఇద్దరూ ఈ సినిమా నుంచి తప్పుకున్నారు. అసలు ఇంతటి భారీ అవకాశాన్ని లోకేష్ ఎందుకు వదులుకున్నారు? ఒకే స్క్రీన్?పై రజనీ, కమల్ ఎలా కనిపించాలనుకున్నారు లోకేష్ కనగరాజ్ తాజాగా వెల్లడించిన సంగతులేంటో తెలుసుకుందాం..దిగ్గజాల కలయిక.రజనీకాంత్ 173వ సినిమాగా రాబోతున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్?ను కమల్ హాసన్ తన సొంత నిర్మాణ సంస్థ రాజ్?కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్?పై నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు దర్శకత్వం వహించే అవకాశం మొదట లోకేష్ కనగరాజ్?కు దక్కింది. దాదాపు ఒకటిన్నర నెలల పాటు లోకేష్ ఈ కథపై తీవ్రంగా కసరత్తు చేశారు. ఇద్దరు లెజెండ్స్ ఇమేజ్?కు తగ్గట్టుగా ఒక పవంపుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేసి వారికి వినిపించారు. కథ విన్న తర్వాత రజనీ, కమల్ ఇద్దరూ ఎంతో ఎగ్జైట్ అయ్యారు. కానీ అక్కడే ఒక చిన్న మెలిక పడింది.లోకేష్ కనగరాజ్ అంటేనే హై-వోల్టేజ్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్. అయితే రజనీకాంత్, కమల్ హాసన్ ఇద్దరూ వరుసగా యాక్షన్ సినిమాలే చేస్తున్నారు. రజనీకాంత్ 'జైలర్ 2' వరకు యాక్షన్?తో బిజీగా ఉండగా, కమల్ హాసన్ కూడా అన్బరివ్ దర్శకత్వంలో భారీ యాక్షన్ సినిమా చేస్తున్నారు. "మళ్ళీ యాక్షన్ సినిమానే చేద్దామా? ఈసారి కాస్త విరామం ఇచ్చి సరదాగా ఉండే సినిమా చేద్దాం" అని వారు భావించారు. కానీ లోకేష్ శైలి యాక్షన్ సినిమాలే కాబట్టి, వినోదాత్మక చిత్రాలు చేయడం తన వల్ల కాదని ఆయన నిజాయితీగా చెప్పి ప్రాజెక్ట్ నుండ తప్పుకున్నారు.సుందర్ సి నుంచి సిబి చక్రవర్తి వరకు.లోకేష్ తర్వాత ఈ ప్రాజెక్ట్ లోకి సుందర్ సి వచ్చారు. 'అరుణాచలం', 'అన్బే శివం' వంటి క్లాసిక్ సినిమాలను అందించిన ఆయన ఈ సినిమాకు కరెక్ట్ అని అందరూ భావించారు. కానీ అనూహ్య కారణాల వల్ల ఆయన కూడా బయటకు వచ్చారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ బాధ్యతలను 'డాన్' సినిమాతో మెప్పించిన యువ దర్శకుడు లిలిసిబి చక్రవర్తిలిలి తీసుకున్నారు. రజనీకాంత్ చెప్పినట్లు 'కలలు నిజమవుతాయి' అనే మాటకు నిదర్శనంగా సిబి ఈ అరుదైన అవకాశాన్ని దక్కించుకున్నారు.ఈ సినిమా గురించి కమల్ హాసన్ మాట్లాడుతూ.. తన స్టార్ హీరోకు నచ్చే స్క్రిప్ట్ దొరికే వరకు వేట కొనసాగిస్తామని, ప్రేక్షకులకు ఒక అద్భుతమైన అనుభూతిని ఇస్తామని చెప్పారు. సిబి చక్రవర్తి ఒక పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో ఈ ఇద్దరు దిగ్గజాలను వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు. అనిరుధ్ సంగీతం ఈ సినిమాకు మరో ప్రధాన ఆకర్షణ కానుంది. షూటింగ్ ఏప్రిల్ నుంచి ప్రారంభం కానుండటంతో అభిమానులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. లోకేష్ కనగరాజ్ యాక్షన్ కావాలనుకుంటే, రజనీ-కమల్ మాత్రం వినోదం వైపు మొగ్గు చూపారు. మరి ఈ 'డాన్' డైరెక్టర్ ఇద్దరు దిగ్గజాల నుంచి ఎలాంటి మ్యాజిక్ బయటకు తీస్తారో చూడాలి.

# సక్సెస్ గురించి నాని చెప్పింది విను



గొప్ప కెరీర్లు, నిజమైన విజయాలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితేనే సాధ్యమవుతాయి. నేటి యువతరం కోరుకునే తక్షణ ఫలితాలు, షార్ట్-ఫామ్ కంటెంట్ తరహా తక్షణ విజయం దీర్ఘకాలిక విలువను ఇవ్వవు. ప్రతిష్ఠాత్మక విజయాలకు స్టెప్-బై-స్టెప్ ప్రయాణం తప్పనిసరి అని హీరో నాని చెబుతున్నాడు. ఆతురత పడకుండా, ప్రతి అడుగుకూ విలువ ఇస్తూ ముందుకు సాగడమే కీలకం అనేది ఆయన యువతకు చెబుతున్న మాట.డియర్ బ్రదర్.. వర్రీ అవ్వొద్దు.. హర్రీ వద్దు.. సక్సెస్ గురించి నాని చెప్పింది విను..యాక్టర్ నాని.. తెలుగు తెరపై తనను తాను ప్రూవ్ చేసుకున్నాడు. చిరంజీవి, రవితేజ తరహాలో ఈ జనరేషన్?లో ఎవరి సపోర్ట్ లేకుండా వచ్చి స్టార్?గా ఎదిగాడు. అసిస్టెంట్ డైరెక్టర్?గా మొదలైన అతని ప్రయాణం.. పాన్ ఇండియా స్టార్ రేంజ్?కు వచ్చింది. గొప్ప కెరీర్లను నిర్మించడానికి చాలా ఓపిక అవసరం అని నాని చెబుతున్నాడు. నేటి యువతరం పది సెకన్ల రీల్స్, ఇనిస్టెంట్ రిజల్ట్స్ ప్రపంచంలో నివసిస్తోంది. ఈ తక్షణ సంతృప్తిని కోరుకునే ధోరణి.. ప్రతి రంగంలోనూ కనిపిస్తుందని నాని ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. ప్రతిదీ తక్షణమే జరగాలని, విజయం కూడా వేగంగా రావాలని ఆశిస్తున్నారు. కానీ నిజమైన విజయం తక్షణమే లభించదు. జీవితంలో లేదా వృత్తిలో ఏ గొప్పదైనా సాధించడానికి క్రమబద్ధమైన ప్రయత్నం, స్థిరత్వం, ఓపికతో కూడిన ఎదురుచూపులు అవసరం అని నాని అంటున్నారు. విజయానికి సరైన పద్ధతి అడుగు అడుగుగా, దశలవారీగా ముందుకు సాగడమే. అంటే స్టెప్ 1, స్టెప్ 2, స్టెప్ 3 వంటి స్పష్టమైన ప్రణాళికను అనుసరించాలి. కృషి చేయకుండా నేరుగా 10వ లేదా 100వ అడుగు మీద నిలబడాలని కోరుకుంటే, ఆ ప్రగతికి నిజమైన విలువ ఉండదని నాని చెబుత్నున్నారు. ధైర్యంతో కూడిన కష్టపడే స్వభావం, నిరంతరం మిమ్మల్ని మీరు సానబెట్టుకోవడం, సరైన మైండ్ సెట్ ద్వారానే సక్సెస్ మెంటాలిటీని పెంపొందించుకోవచ్చని ఈ యాక్టర్ యువతకు మార్గనిర్దేశం చేస్తున్నాడు. తక్షణ సంతృప్తిని వదిలిపెట్టి, లక్ష్యాలను సాధించడానికి నిరంతరంగా శ్రమించడం వల్లనే అత్యుత్తమ ఫలితాలు వస్తాయి. అప్పుడే ప్రతి అడుగుకు విలువ, విజయం శాశ్వతంగా నిలుస్తాయి. అందకు నాని జీవితమే ఉదాహారణ.

# దర్శకుడితో ప్రేమ డేటింగ్ రూమర్స్ పై స్పందించిన హీరోయిన్



ఈ షా రెబ్బా.. తెలుగు సినీప్రియులకు సుపరిచితమైన హీరోయిన్. అందం, అభినయంతో ఆకట్టుకున్న ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు మాత్రం రావడం లేదు. అటు ఓటీటీలో వెబ్ సిరీస్, మూవీస్ చేస్తున్న ఈ అమ్మడు.. ఇప్పుడు ఓం శాంతి శాంతి శాంతిః అనే చిత్రంలో నటిస్తుంది. తాజాగా తన పర్సనల్ విషయాలపై స్పందించింది ఈషా రెబ్బా.హీరోయిన్ ఈషా రెబ్బా గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇన్నాళ్లు సరైన అవకాశం కోసం వెయిట్ చేస్తున్న ఈ అమ్మడు.. ఇప్పుడు ఓం శాంతి శాంతి శాంతిః చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీలో డైరెక్టర్ తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు హీరోయిన్ ఈషా రెబ్బా గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. ఇన్నాళ్లు సరైన అవకాశం కోసం వెయిట్ చేస్తున్న ఈ అమ్మడు.. ఇప్పుడు ఓం శాంతి శాంతి శాంతిః చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీలో డైరెక్టర్ తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.ఇదిలా ఉంటే.. డైరెక్టర్ తరుణ్ భాస్కర్, హీరోయిన్ ఈషా రెబ్బా ప్రేమలో ఉన్నారని చాలాకాలంగా రూమర్స్ వినిపిస్తున్నాయి. వీరిద్దరు కలిసి పండగలు సెలబ్రేట్ చేసుకోవడంతో ప్రచారానికి మరింత బలం చేకూరింది. వీరిద్దరు కలిసి నటించిన చిత్రం జనవరి 30న రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే.. డైరెక్టర్ తరుణ్ భాస్కర్, హీరోయిన్ ఈషా రెబ్బా ప్రేమలో ఉన్నారని చాలాకాలంగా రూమర్స్ వినిపిస్తున్నాయి. వీరిద్దరు కలిసి పండగలు సెలబ్రేట్ చేసుకోవడంతో ప్రచారానికి మరింత బలం చేకూరింది. వీరిద్దరు కలిసి నటించిన చిత్రం జనవరి 30న రిలీజ్ కానుంది.మలయాళంలో వచ్చిన జయ జయ జయహే సినిమాకు రీమేక్ గా తెరకెక్కించారు. తాజాగా ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొన్న ఈషా.. తన డేటింగ్ రూమర్స్ పై స్పందించింది. మీరిద్దరు రియల్ లైఫ్ లోనూ జోడియేనా అన్న ప్రశ్నకు తన స్టైల్లో ఆన్సర్ ఇచ్చారు. మలయాళంలో వచ్చిన జయ జయ జయహే సినిమాకు రీమేక్ గా తెరకెక్కించారు. తాజాగా ఈ మూవీ ప్రమోషన్లలో పాల్గొన్న ఈషా.. తన డేటింగ్ రూమర్స్ పై స్పందించింది. మీరిద్దరు రియల్ లైఫ్ లోనూ జోడియేనా అన్న ప్రశ్నకు తన స్టైల్లో ఆన్సర్ ఇచ్చారు.ఏదో ఒక రకంగా వార్తలలో ఉండడం మంచిదే.. అయితే దేనిపైనా క్లారిటీ ఇవ్వదల్చుకోలేదు. ఏదైనా ఉండే నేనే అందరికీ చెప్తాను అంటూ చెప్పుకొచ్చింది. ఆమె రూమర్స్ ను ఖండించనూ లేదు.. ఒప్పుకోనూ లేదంటే ఏదో ఉందని నెటిజన్స్ అంటున్నారు. ఏదో ఒక రకంగా వార్తలలో ఉండడం మంచిదే.. అయితే దేనిపైనా క్లారిటీ ఇవ్వదల్చుకోలేదు. ఏదైనా ఉండే నేనే అందరికీ చెప్తాను అంటూ చెప్పుకొచ్చింది. ఆమె రూమర్స్ ను ఖండించనూ లేదు.. ఒప్పుకోనూ లేదంటే ఏదో ఉందని నెటిజన్స్ అంటున్నారు.అలాగే ఈ సినిమాను తనను తరుణ్ నిజంగానే కొట్టాడని చెప్పుకొచ్చింది. ఒక సన్నివేశంలో చట్నీ నా చెంపకు అంటాలని దర్శకుడు చెప్పాడు. అప్పుడు తరుణ్ భాస్కర్ నన్ను గట్టిగా కొట్టాడు. నేను అస్సలు ఊహించలేదు. తెలియకుండానే నా కంట్లో నుంచి నీళ్లు వచ్చాయి అని తెలిపింది. అలాగే ఈ సినిమాను తనను తరుణ్ నిజంగానే కొట్టాడని చెప్పుకొచ్చింది. ఒక సన్నివేశంలో చట్నీ నా చెంపకు అంటాలని దర్శకుడు చెప్పాడు. అప్పుడు తరుణ్ భాస్కర్ నన్ను గట్టిగా కొట్టాడు. నేను అస్సలు ఊహించలేదు. తెలియకుండానే నా కంట్లో నుంచి నీళ్లు వచ్చాయి అని తెలిపింది.



# రణబాలిగా విజయ్ దేవరకొండ గూస్ బంప్స్ తెప్పించేలా గ్లింప్స్.

రౌడీ హీరో విజయ్ దేవరకొండ క్రేజ్ గురించి తెలిసిందే. అర్జున్ రెడ్డి, గీత గోవిందం వంటి సూపర్ హిట్ చిత్రాలతో భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. ఆ తర్వాత విభిన్న కంటెంట్ చిత్రాలతో అలరించారు. విజయ్ దేవరకొండ యాక్టింగ్, స్టైల్ మేనరిజంకు అడియన్స్ ఫిదా అయ్యారు. ఇప్పుడు ఫ్యాన్స్ విజయ్ దేవరకొండకు హిట్టిచ్చే మూవీ కోసం వెయిట్ చేస్తున్నారు. తాజాగా రెండు సినిమాలతో అడియన్స్ ముందుకు రాబోతున్నారు. ప్రస్తుతం విజయ్ నటిస్తోన్న లేటేస్ట్ మూవీ రణబాలి. డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఇన్నాళ్లు వీడీ 14 వర్కింగ్ టైటిల్ తో రూపొందించగా.. ఇప్పుడు రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ షేర్ చేశారు మేకర్స్.ఈ సినిమాకు రణబాలి పేరును ఫిక్స్ చేశారు. టైటిల్ రివీల్ చేస్తూ ఓ కాన్సెప్ట్ వీడియోను విడుదల చేశారు. 1878లో జరిగిన కథను ఇందులో చూపించనున్నారు. బ్రిటిష్ వారు భారతీయులను ఎంతగా చిత్రహింసలు పెట్టారు.. కనీసం భోజనం లేకుండా ఎలా దోచుకున్నారు అనేది ఇందులో చూపించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ముందు జరిగిన చీకటి రహస్యాలను.. చరిత్రలో లేని రహస్యాలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో రణబాలిగా విజయ్.. జయమ్మగా రష్మిక మందన్నా కనిపించనున్నారు.ఇప్పుడు గ్లింప్స్ లో చివరగా గుర్రంపై స్వారీ చేస్తూ ఓ బ్రిటీష్ అధికారిని లాక్కుంటూ విజయ్ రైలు పట్టాలపై నుంచి విజయ్ ఎంట్రీ ఇచ్చిన తీరు మాత్రం వేరేలెవల్. మొత్తానికి ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటవిశ్వరూపం చూపించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని ఈ ఏడాది సెప్టెంబర్ 11న ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

# నటకిరిటీకి పద్మశ్రీ పురస్కారం



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్ఠాత్మక పద్మ పురస్కారాల్లో ఏపీకి చెందిన నలుగురు, తెలంగాణకు చెందిన ఏడుగురు ప్రముఖులు ఎంపికయ్యారు. సినిమా రంగం నుంచి నటకిరీటీ రాజేంద్రప్రసాద్?, మమ్ముట్టి, దివంగత బాలీవుడ్ యాక్టర్? ధర్మేంద్ర, మురళీమోహన్, మాధవన్ తదితరులు పద్మ పురస్కారాలకు ఎంపికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నటకిరిటీ రాజేంద్ర ప్రసాద్ కళా విభాగంలో పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. దీనిపై ఆయన స్పందిస్తూ ఒక వీడియోను రిలీజ్ చేశారు.'మీడియా మిత్రులకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షక దేవుళ్లకు నమస్కారం. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం నాకు 'పద్మశ్రీ' పురస్కారాన్ని ప్రకటించడం నా జీవితంలో మర్చిపోలేని రోజు. ఈ గౌరవం కేవలం నాకు మాత్రమే దక్కింది అని నేను అనుకోవడం లేదు. ఇది తెలుగు హాస్యానికి, వినోదాన్ని కోరుకునే సామాన్య ప్రేక్షకుడికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా నా మనసులోని మాటను మీతో పంచుకుంటున్నాను. కళలను గౌరవించి, నన్ను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి, జ్యూరీ సభ్యులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. అసలు నేను ఈ స్థాయిలో నిలబడటానికి, ఈ అవార్డు అందుకోవడానికి ముఖ్య కారణం మీరే. 48 ఏళ్లుగా నేను ఏ వేషం వేసినా, ఏ ప్రయోగం చేసినా మీరందించిన ప్రేమే నాకు ఈరోజు ఇంతటి గుర్తింపు తెచ్చింది. నాలాంటి ఒక నటుడిని, మీ ఇంటి మనిషిలా ఆదరించి, "నటకిరీటి"ని చేసి, ఈ స్థాయికి తీసుకువచ్చింది మీ చప్పట్లే. ఆ రుణం నేను ఎప్పటికీ తీర్చుకోలేను. నన్ను ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ ఉండమని దీవించిన మీ అందరికీ మరోసారి శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను' అని చెప్పుకొచ్చారు రాజేంద్ర ప్రసాద్.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794